ఈనాడు
అమరావతి
ఎన్టీఆర్
ఆదివారం సెప్టెంబరు 29, 2024

చేనేత ప్రదర్శనలతో మరింత వైభవం


పూసల దండను చూపిస్తున్న మంత్రి సవిత

లబ్బీపేట(విజయవాడ సిటీ): చేనేత కార్మికులు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించుకునేలా రాష్ట్ర వ్యాప్తంగా ప్రదర్శనలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత శాఖ మంత్రి సవిత అన్నారు. క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఎంజీ రోడ్డులోని పీవీపీ స్క్వేర్ మాల్‌లో చేనేత బజార్‌ను శనివారం ఆమె ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ.. కొన్నేళ్ల నుంచి చేనేత వృత్తి చేసుకుంటున్న కార్మికుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ప్రతినిధులు రంజన, సుజాత తదితరులు పాల్గొన్నారు. స్టాల్స్‌ను పరిశీలించినప్పుడు అందంగా ఆకర్షణీయంగా ఉన్న పూసల దండను మంత్రి వేసుకున్నారు. చీరలు కొనుగోలు చేశారు.

నిన్ను సూత్తే ఎట్నో ఉన్నాది.. గుండె గట్టిగ కొట్టేసుకున్నాది!



‘‘నిన్ను చూడబుద్దైతాంది రాజిగో.. మాటాడ బుద్దయితాంది రాజిగో.. చేయి పట్టబుద్దాయితాంది రాజిగో.. ముద్దు పెట్టబుద్దాయితాంది రాజిగో.. అని చిరునగవులతో.. చిలిపి చూపులతో..’’ నటి శ్రీలీల కుర్రకారు మదిని గిలిగింతలు పెట్టింది. విజయవాడ నగరంలో ఓ ప్రముఖ వస్త్ర దుకాణం ప్రారంభానికి విచ్చేసిన సొగసిరి.. అభిమానులకు కనువిందు చేసింది.

- ఈనాడు, అమరావతి


మున్సిపల్ ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : విజయవాడ, మచిలీపట్నం నగర పాలకసంస్థలతోపాటు గుడివాడ పురపాలక సంఘ పరిధిలోని స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హిందీ ఉపాధ్యాయులకు శనివారం మచిలీపట్నంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఉద్యోగోన్నతులు, రివర్షన్‌కు సంబంధించి కౌన్సెలింగ్ చేయాల్సి ఉంది. రివర్షన్‌కు సంబంధించి ఉపాధ్యాయులు సమయానికి హాజరు కాకపోవడంతో ఆలస్యంగా కౌన్సెలింగ్ నిర్వహించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని పురపాలక సంఘాల పరిధిలో 19 మంది స్కూల్ అసిస్టెంట్లు(తెలుగు), ఐదుగురు స్కూల్ అసిస్టెంట్ల(హిందీ)కు ఉద్యోగోన్నతులు కల్పించి డీఈవో చేతులమీదుగా ఉత్తర్వులు అందజేశారు. విద్యాశాఖ ఏడీ అజీజ్, సూపరింటెండెంట్ పవన్‌కుమార్, సూరిబాబు, రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఉత్సవం.. అంగరంగ వైభవంగా!

ఈనాడు డిజిటల్, అమరావతి: విజయవాడ దుర్గామల్లేశ్వర్ల దేవస్థానంలో దసరా ఉత్సవాలకు అధికారులు ముందస్తుగా ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీలో నీరు అధికంగా ఉండటంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జల్లు స్నానాలు కల్పించనున్నారు. సీతమ్మవారి పాదాలు దగ్గర కేశఖండనశాల, దుర్గాఘాట్, పద్మావతి ఘాట్‌ల వద్ద భక్తులు జల్లు స్నానాలు చేసేందుకు, హైదరాబాద్ నుంచి వచ్చే భక్తుల కోసం పున్నమి ఘాట్ల వద్ద 700 షవర్లు ఏర్పాటు చేస్తున్నారు. భక్తుల స్నానాలకు తగ్గట్టుగా ఘాట్‌లన్నీ ఇప్పటికే శుభ్రం చేశారు. కొండ దిగువన ఉన్న వినాయక ఆలయం నుంచి రెండు కిలోమీటర్లు భక్తులు నడిచి. . ఘాట్‌రోడ్డు మీదుగా అమ్మవారిని దర్శించుకుని తిరిగి శివాలయం మెట్ల మార్గం గుండా దిగేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతోపాటు ఈ సారి ప్రత్యేక ఆకర్షణగా పచ్చదనంతో నిండేలా రాజమహేంద్రవరంలోని కడియం నర్సరీ నుంచి వివిధ ఆకృతుల్లో ఉండే మొక్కలు తీసుకొచ్చారు. ఘాట్‌రోడ్డు, భక్తులు ఆలయంలోకి ప్రవేశించే ప్రధాన ద్వారం, మీడియా పాయింట్ ఇలా అన్నిచోట్లా ఈ మొక్కలు పెట్టనున్నారు. ప్రధాన ఆలయం, గోపురం, చుట్టూ ఉన్న ఉపాలయాలు, గోడలకు రంగులు వేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు 5 క్యూలైన్లు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు కిందకు దిగిన తర్వాత.. అన్నదానం, ప్రసాద కౌంటర్లు ఏర్పాటు చేశారు. దసరా ఉత్సవాల్లో చివరి రోజు నిర్వహించే తెప్పోత్సవంలో భాగంగా.. దుర్గామల్లేశ్వర్ల నదీ విహారానికి హంస వాహనాన్ని సిద్ధం చేసే పనులు శనివారం ప్రారంభించారు. దుర్గాఘాట్‌లోనే ఈసారి నవహారతులు నిర్వహించనున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తిచేస్తున్నట్లు ఆలయ ఈవో కే.ఎస్ రామారావు వెల్లడించారు.


కృష్ణవేణి ఘాట్‌లో జల్లు స్నానాల కోసం ఏర్పాట్లు


కడియం నుంచి తెచ్చిన పచ్చని మొక్కలతో ఆహ్లాదంగా ఆలయ ప్రాంగణం


అర్జున వీధిలో ప్రసాదం కౌంటర్లు సిద్ధం

దసరా ఏర్పాట్లు సమన్వయంతో పూర్తి చేయాలి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : దసరా ఉత్సవాల ఏర్పాట్లు సమన్వయంతో పూర్తి చేయాలని దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ అధికారులకు సూచించారు. తాత్కాలిక కేశఖండనశాల, జల్లు స్నానాలు, ఘాట్ రోడ్డు రక్షణ గోడ నిర్మాణం, మల్లేశ్వరాలయ మెట్ల మార్గాన్ని ఈవో రామారావు, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులతో పాటు ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ప్రతి ఘాట్ వద్ద జల్లు స్నానాలు చేసేందుకు షవర్లు ఏర్పాటు చేయడంతో పాటు లైటింగ్, క్లోక్ రూమ్, పాదరక్షల స్టాండ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. మూలా నక్షత్రం రోజున సీతమ్మ వారి పాదాల సెంటరులోని స్థలంలో భక్తులను ఏ విధంగా పంపుతారో దుర్గగుడి అధికారులు ఆయనకు వివరించారు. నవ హారతుల ట్రయల్ రన్‌ను పరిశీలించారు. స్థానాచార్య శివప్రసాద శర్మ, డిప్యూటీ ఈవో రత్నం రాజు, ఈఈలు కోటేశ్వరరావు, రమాదేవి, వైకుంఠరావు పాల్గొన్నారు.

✪ దసరా ఉత్సవాలు సమీపిస్తుండడంతో ఘాట్లు, క్యూలైన్ల వద్ద పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలను మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర సిబ్బందికి సూచించారు. అధికారులతో కలిసి దుర్గాఘాట్, క్యూలైన్లు వద్ద ఆయన పరిశీలన చేశారు. కెనాల్ రోడ్డు వినాయకుడి గుడి నుంచి దుర్గాఘాట్ వరకు క్యూలైన్లో వచ్చే భక్తుల కోసం 32 లక్షల వాటర్ ప్యాకెట్లను సిద్ధం చేయమని ఆదేశించారు. 150 తాత్కాలిక మరుగుదొడ్లు, క్లోక్ రూమ్స్ ఏర్పాటు చేయమని సూచించారు.

ఈవీఎంలకు కట్టుదిట్టమైన భద్రత


గొల్లపూడిలోని ఈవీఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్ సృజన

గొల్లపూడి, కృష్ణలంక, న్యూస్‌టుడే : ఎన్నికల్లో వినియోగించిన ఈవీఎంలకు కట్టుదిట్టమైన భద్రత కల్పించినట్లు కలెక్టర్ జి.సృజన పేర్కొన్నారు. గొల్లపూడిలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో భద్రపరిచిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎంలు, వీవీ ప్యాట్‌ల గోదామును క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక ఇస్తున్నట్లు వెల్లడించారు. గోదాము వద్ద విధులు నిర్వర్తిస్తున్న భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

ఆకాశమే హద్దుగా పర్యాటకుల కోలాహలం

రామోజీ ఫిల్మ్‌సిటీలో సందడే సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పండగల వేళ పర్యాటకుల రాకతో రామోజీ ఫిల్మ్‌సిటీ సందడిగా మారింది. దసరా, దీపావళి పండగలను పురస్కరించుకుని ఈ నెల 26న ప్రారంభమైన వేడుకల్లో నిత్యం ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఫిల్మ్‌సిటీ సందర్శనకు వచ్చి మ్యూజికల్ గ్లో గార్డెన్ అందాలను వీక్షిస్తూ ముగ్ధులవుతున్నారు. ఫిల్మీ స్ట్రీట్ విశేషాలు ఆబాలగోపాలాన్ని ఆకట్టుకుంటున్నాయి. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వేడుకల్లో పాలుపంచుకుంటూ చిన్నా, పెద్ద ఉల్లాసంగా గడుపుతున్నారు.





RAMOJI FILM CITY

సరదాసరదా కార్యక్రమాలు, వినోదం పంచే ఏర్పాట్లు ప్రతి ఒక్కరినీ ఆనందతీరాలకు చేర్చుతున్నాయి. లైవ్ షోలు మధురానుభూతిని పంచుతున్నాయి. సాయంత్రం వేళల్లో సంతోషాలను ఆస్వాదించాలనుకునే పర్యాటకులు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి వచ్చి ఆనందిస్తున్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీని సరికొత్త విద్యుద్దీప కాంతుల్లో కళ్లారా వీక్షించి



మధుర జ్ఞాపకాలను పదిలం చేసుకుంటున్నారు. స్టూడియో టూర్‌తో ఫిల్మ్‌సిటీని చుట్టేస్తూ సినీజగత్తులో విహారాన్ని ఆస్వాదిస్తున్నారు. రాజసం ఉట్టిపడేలా సాగే కార్నివాల్ పరేడ్, సంభ్రమాశ్చర్యాలను కళ్లముందుకు తెచ్చే మోషన్ క్యాప్చర్, వర్చువల్ షూట్ ఇలా.. అనుక్షణం ఆనంద వీక్షణాలతో పండగల వేళ చిన్నాపెద్దా ఆనందిస్తున్నారు. ఇంకెందుకు ఆలస్యం.. మీరూ రామోజీ ఫిల్మ్‌సిటీ సంబరాల్లో పాలుపంచుకోవచ్చు పదండి.

రవాణా సౌకర్యం.. రామోజీ ఫిల్మ్‌సిటీలో పండగ సంబరాలకు విచ్చేసే పర్యాటకులకు హైదరాబాద్ నగరంలోని వివిధ ఎంపిక చేసిన ప్రాంతాల నుంచి పికప్, డ్రాపింగ్ సౌకర్యం కల్పిస్తున్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా వేడుకలను ఆస్వాదించేందుకు వచ్చే వారికి ఇది ఎంతగానో దోహదపడుతుంది.

మరిన్ని వివరాలకు..
www.ramojifilmcity.com ఫోన్ నంబర్ 76598 76598ను సంప్రదించవచ్చు.

ఐటీఐ కౌన్సెలింగ్‌లో 35 సీట్ల భర్తీ

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: నగరంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మూడో విడత కౌన్సెలింగ్ అనంతరం మిగిలిన సీట్లకు శనివారం నాలుగో విడత కౌన్సెలింగ్ నిర్వహించారు. 35 సీట్లు భర్తీ అయ్యాయి. ప్రక్రియకు 55 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, 36 మంది వచ్చారు. 35 మంది సీట్లు తీసుకున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి విజయవాడ ప్రభుత్వ ఐటీఐలో 15 ట్రేడుల్లో మొత్తం 716 సీట్లు అందుబాటులో ఉంచగా.. 684 సీట్లు భర్తీ కాగా... ఇంకా 32 సీట్లు మిగిలాయని ప్రిన్సిపల్, కౌన్సెలింగ్ కన్వీనర్ కనకారావు తెలిపారు.

కేజీబీవీల్లో ఖాళీల భర్తీ

కంచికచర్ల, విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : జిల్లాలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో (కేజీబీవీ) 2024-25 ఏడాదికి ఖాళీగా ఉన్న బోధనా సిబ్బంది పోస్టులకు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త జి.మహేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్ట్ టైం ఉపాధ్యాయినులు -2 పోస్టులు, అకౌంటెంట్ - 1 పోస్టు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. అర్హతలు వయసు ఓపెన్ కేటగిరికి 18-42 ఏళ్ల మధ్య ఉండాలి (వయో పరిమితి సడలింపు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీలకు 5 ఏళ్లు, దివ్యాంగులకు 10 ఏళ్లు, మాజీ సైనికులకు 3 ఏళ్లు) ఆసక్తి గల అభ్యర్థులు అక్టోబరు 10 వ తేదీలోగా apkgbv.apcfss.in లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -121 రిటైల్ ధర 143 చికెన్ విత్ స్కిన్ - 207, చికెన్ స్కిన్‌లెస్ - 236.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర


ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 535 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.84/-.

ప్రోత్సాహకాలపై అవగాహన



కార్యక్రమంలో పాల్గొన్న పారిశ్రామికవేత్తలు

సీతారాంపురం, న్యూస్‌టుడే : గన్నవరం మండలం సూరంపల్లిలోని పారిశ్రామికవాడలోని ఎలీప్ (అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) ఆధ్వర్యంలో జడ్ఈడీ(జీరో ఎఫెక్ట్ జీరో డిఫెక్ట్) సర్టిఫికేషన్‌పై శనివారం అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఎలీప్ అధ్యక్షురాలు కె.రమాదేవి తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా ఆమె ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సూచనలు చేశారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి శాఖ (ఎంఎస్ఎంఈ) పారిశ్రామికంగా ఎలా ఉపయోగపడుతుంది, ఎలా వినియోగించుకోవాలి అనే అంశాలు వివరించారు. ఎలీప్ జడ్ఈడీ కన్సల్టెంట్ కోసూరు కాంతి మాట్లాడుతూ.. జడ్ఈడీ పద్ధతులు, ప్రోత్సాహకాల గురించి తెలియజేశారు. 40 మంది పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారని ఎలీప్ ప్రాంతీయ అధికారి వి.సునీత తెలిపారు.



నీళ్లు జల్లుతూ.. ఉన్నచోటే వినాయక నిమజ్జనం ఇలా..


తిలకిస్తున్న భక్తులు


లంబోదరుడికి హారతినిస్తూ..


వేలంలో రూ.16 లక్షలకు లడ్డూని దక్కించుకున్న నగరానికి చెందిన బాలాజీ

బొజ్జ గణపయ్యా.. వెళ్లి రావయ్యా!

విజయవాడ లేబరు కాలనీ మైదానంలో ఢూండీ గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలోని 72 అడుగుల భారీ మట్టి గణపతిని ప్రతిష్ఠించిన చోటే శనివారం నిమజ్జనం చేశారు. విగ్రహం లోపల అమర్చిన పైపులు, అగ్నిమాపక శకటం సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ భారీ గణనాథునికి నివేదించిన లడ్డూ రికార్డు స్థాయిలో రూ.16 లక్షలు పలికింది. కామకోటినగర్‌కు చెందిన నక్కా బాలాజీ వేలంలో దీన్ని దక్కించుకున్నారు. - **న్యూస్‌టుడే, విద్యాధరపురం**

మధ్యాహ్న భోజనం మెనూ మార్పునకు కసరత్తు

కృష్ణలంక, న్యూస్‌టుడే: డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం మెనూను విద్యార్థులు మరింత ఇష్టపడేలా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందని కలెక్టర్ జి.సృజన తెలిపారు. తన క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ శనివారం మధ్యాహ్న బడి భోజనంపై కార్యశాల నిర్వహించారు. ప్రస్తుత మెనూలో మార్పులపై పాఠశాల యాజమాన్యం కమిటీల ఛైర్మన్లు, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, కుక్ కమ్ హెల్పర్ల నుంచి అభిప్రాయాలు స్వీకరించారు. ఈ నెల 27న మధ్యాహ్న భోజనం తీసుకున్న విద్యార్థుల వివరాలను విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. మొత్తం 89,713 మంది విద్యార్థులకు గాను 78,402 మంది హాజరు కాగా... 70,829 మంది మధ్యాహ్న భోజనం తీసుకున్నట్లు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ... ఏ ఒక్క విద్యార్థి ఆకలితో ఉండకూడదని, హాజరు శాతాన్ని పెంచడంతో పాటు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని వివరించారు. ప్రస్తుత మెనూలో పొంగల్, సాంబార్ బాత్ వంటి వాటిని పిల్లలు ఇష్టపడటం లేదని గుర్తించామన్నారు. ప్రాంతాల వారీగా ఆహార అలవాట్లు, పోషకాలతో పాటు పిల్లల ఇష్టానికి కూడా ప్రాధాన్యం ఇచ్చేలా మెనూలో మార్పులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైందని తెలిపారు. అందుకే మండల, జిల్లా స్థాయిలో భాగస్వామ్య పక్షాల నుంచి అభిప్రాయాలు తీసుకుంటున్నామని వివరించారు. వాటి ఆధారంగా నివేదిక రూపొందించి ప్రభుత్వానికి పంపనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. డీఈవో సుబ్బారావు, ఏడీ (మిడ్ డే మీల్స్) కేవీఎన్ కుమార్, న్యూట్రిషనిస్టు డాక్టర్ సుష్మ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ సృజన, డీఈవో సుబ్బారావు తదితరులు



అలసి సొలసి.. ఆపద మరచి!

నిద్ర సుఖం ఎరుగదు అంటారు. దానికి ఈచిత్రమే ఉదాహరణ. జాతీయ రహదారిపై లారీ మరమ్మతులు చేస్తూ.. మధ్యాహ్నం వేళకు అలసిన శరీరానికి కాస్త ఉపశమనం కోసం అదే లారీ కింద ఇలా నిదురిస్తూ కనిపించారు ఓ మెకానిక్. అసలే జాతీయ రహదారి... ఆపై దూసుకు వచ్చే లారీలు ఒకవైపు.. మరోవైపు మరమ్మతులకు వచ్చిన లారీ తొట్టి పైకెత్తి ఉండగా దాని కింద నిదురించడం కూడా ప్రమాదమే. నిద్రకేం..తెలుసు... ప్రమాదం పొంచి ఉందని.? ఎనికేపాడు వద్ద జాతీయరహదారిపై కనిపించిన చిత్రమిది. **- ఈనాడు - అమరావతి**

ఇంటర్ విద్యార్థుల ప్రగతి పత్రాలు సిద్ధం

పెదన గ్రామీణం, న్యూస్‌టుడే : జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్ విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులు సిద్ధమయ్యాయి. వాటిని ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలోని 25 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పంపనున్నారు. ఇప్పటికే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 1, 2 యూనిట్ పరీక్షలు పూర్తయ్యాయి. దసరా సెలవుల అనంతరం అక్టోబర్ 15 నుంచి త్రైమాసిక పరీక్షలు నిర్వహిస్తారు. ఈ పరీక్షలు పూర్తి కాగానే అధ్యాపకులు జవాబు పత్రాలను మూల్యాంకనం చేసి మార్కుల్ని ప్రోగ్రెస్ కార్డుల్లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఆర్ఐఓ సీఎస్ఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ ప్రోగెస్ కార్డులు సిద్ధంగా ఉన్నాయన్నారు. సోమవారం కళాశాలలకు పంపుతామని తెలిపారు.

అకౌంట్ ట్యాలీ కోర్సుకు ఉచిత శిక్షణ

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కానూరులోని ఫెడరల్ స్కిల్ అకాడమీ శిక్షణ కేంద్రంలో 30 రోజుల అకౌంట్ ట్యాలీ ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా నైపుణ్య శిక్షణాధికారి ఎస్.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ అనంతరం ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఉచిత శిక్షణకు ఇంటర్, డిగ్రీ, బీటెక్ విద్యార్హతలతో 18-35 ఏళ్ల మధ్య వయస్కులు అర్హులని ఎన్టీఆర్ జిల్లా ఉపాధి కల్పనాధికారి డి.విక్టర్ బాబు తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు కానూరు తులసీనగర్‌లోని శిక్షణ కేంద్రానికి తమ విద్యార్హత పత్రాలతో పాటు ఆధార్, పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు తీసుకొచ్చి తమ పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలకు చెందిన వారు శిక్షణకు అర్హులని, ఇతర వివరాలకు 87146-92749, 87146-92748 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.


జాతీయ రహదారి పక్కనే ఘాటు రోడ్డులో కొండరాళ్లు దొర్లిపడే అవకాశాలు (పాతచిత్రం)


నేడు అదే ప్రదేశంలో నిర్మిస్తున్న రక్షణ గోడ

కొండంత... రక్షణ!

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేళ అమ్మవారి దర్శనానికి నిత్యం లక్షల మంది భక్తులు తరలివస్తారు. ఇంద్రకీలాద్రిపై నుంచి కొండరాళ్లు దొర్లిపడకుండా... ఘాటురోడ్డులో భక్తుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా.. రక్షణగా దేవదాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఘాటురోడ్డు మలుపులో గత కొన్నేళ్లుగా ప్రమాదకరంగా ఉన్న కొండరాళ్లను తొలగించి దాని స్థానంలో రక్షణ గోడను నిర్మించారు. ఘాటురోడ్డులో కొండరాళ్లు పడే ప్రమాదం ఉన్న చోట కొండ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రాళ్లు దొర్లకుండా మట్టిని ఏర్పాటు చేశారు. **- ఈనాడు - అమరావతి**


చుట్టూ ఏర్పాటు చేసిన కంచె.. మట్టి నింపుతున్న కూలీలు

రాష్ట్రంలో నవజాత శిశు మరణాల రేటు తగ్గుదల

ఈనాడు డిజిటల్- అమరావతి: ప్రజారోగ్య పరిరక్షణకు ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందడుగు వేసిందని ఆ శాఖ అదనపు డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. విజయవాడలోని ఓ హోటల్లో శనివారం జరిగిన రాష్ట్రీయ కిషోర్ స్వాస్థ్య, కౌమార బాలబాలికల కౌన్సిలర్లకు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2030 నాటికి ప్రతి లక్ష జననాలకు 70 కంటే తక్కువ మరణాల రేటు ఉండాలన్న ఐక్యరాజ్యసమితి లక్ష్యాన్ని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా సాధించిందన్నారు. ఐదేళ్లలోపు చిన్నారుల మరణాల రేటు తగ్గింపులోనూ లక్ష్యానికి చేరువలో ఉన్నామన్నారు. ప్రస్తుతం దేశంలో ప్రతి లక్ష సజీవ జననాలకు.. ప్రసూతి మరణాల రేటు 97 ఉంటే.. ఏపీలో 45 ఉందన్నారు. ఈ రేటుతో దేశంలోనే ఏపీ నాలుగో స్థానంలో ఉన్నామని వెల్లడించారు. ప్రసూతి, శిశుమరణాల రేటు తగ్గించడానికి.. కౌమారదశలోని పిల్లల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు 45 మంది కౌన్సిలర్లను జాతీయ ఆరోగ్య మిషన్ కింద ప్రసూతి ఆసుపత్రుల వద్ద నియమించామన్నారు. వీరి విధులు.. నెరవేర్చాల్సిన లక్ష్యాల గురించి ఆయన వివరించారు. కార్యక్రమంలో ఐక్యరాజ్యసమితి పిల్లల నిధి వైద్యాధికారి డా. సలీమా భట్టా, ఆర్కేఎస్కే రాష్ట్ర కార్యక్రమ అధికారి సిహెచ్ నిర్మలా గ్లోరీ, జాయింట్ డైరెక్టర్ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు

• తిరువూరు • మైలవరం

ఆలయ పునర్నిర్మాణానికి రూ.1.25 లక్షల విరాళం



ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందిస్తున్న దాతలు

తిరువూరు, న్యూస్‌టుడే: స్థానిక జగన్నాథపురం కాలనీలో 400 ఏళ్ల నాటి చరిత్ర కలిగిన శ్రీదాసాంజనేయ స్వామి ఆలయం పునర్నిర్మాణానికి పట్టణానికి చెందిన నల్లా నరసింహారావు, ఆయన కుమారుడు నాగవెంకట్ రూ.1.25 లక్షలు విరాళం ఇచ్చారు. శనివారం ఆ మొత్తాన్ని కమిటీ సభ్యులు సంకా మల్లికార్జున రాంబాబు, నర్సింగ్ లక్ష్మణ్‌కు అందజేశారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

తిరువూరు: పథకాలు సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని ఛైర్‌పర్సన్ జి.కస్తూరిబాయి సూచించారు. స్థానిక పురపాలక సంఘం కార్యాలయం ఎదుట మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్‌ను శనివారం ఆమె ప్రారంభించారు. కమిషనర్ జి.లోవరాజు, మెప్మా సీవో ప్రసాద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభిస్తున్న ఛైర్‌పర్సన్ కస్తూరిబాయి

జాషువా.. భగత్ సింగ్ సేవలు ఎనలేనివి

గొల్లపూడి, న్యూస్‌టుడే: ఒకవైపు సమాజంలో పేరుకున్న కులతత్వాన్ని గుర్రం జాషువా తన రచనా శక్తితో ఎదుర్కొన్నారు, దేశ స్వాతంత్ర్యం కోసం 23 ఏళ్లకే ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తి భగత్‌సింగ్ అని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. గుర్రంజాషువా, భగత్‌సింగ్‌ల జయంతిని గొల్లపూడిలోని కార్యాలయంలో శనివారం నిర్వహించారు. అనంతరం వారిద్దరి చిత్ర పటాల వద్ద నివాళులర్పించారు.

తిరువూరు: స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గుర్రం జాషువా, యువతకు స్ఫూర్తి ప్రదాత భగత్‌సింగ్ జయంతిని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించి ఇద్దరి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తదితరులు

రాజవరం(గంపలగూడెం): మండలంలోని రాజవరం ప్రాథమిక పాఠశాలలో శనివారం గుర్రం జాషువా జయంతి నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, శ్రీసాయిబాబా సేవా కమిటీ సభ్యులు పాల్గొని నివాళులర్పించారు.

మైలవరం: జాషువా జయంతిని పురస్కరించుకుని శనివారం లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఉప ప్రిన్సిపాల్ రంగారావు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంట నష్టంపై అవకతవకలపై ఆందోళన

జి.కొండూరు: కవులూరులో పంట నష్టం అంచనాల్లో అవకతవకలు జరిగాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులకు ముడుపులు చెల్లిస్తే వంద శాతం పంట నష్టం జరిగిందని, లేకుంటే అరకొర నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు శనివారం రైతు సేవ కేంద్రానికి చేరుకుని న్యాయం చేయాలని కోరారు. విషయం తెలుసుకున్న మైలవరం ఏడీఏ శ్రీనివాసరావు రైతులతో కలిసి పంట పొలాలను సందర్శించి..రైతులందరికీ న్యాయం జరిగేలా చేస్తామన్నారు. సమస్యపై మండల వ్యవసాయాధికారి ఎం.రాంకుమార్‌ను న్యూస్‌టుడే వివరణ కోరగా ముడుపులు ఆశించడం అవాస్తవమని, పారదర్శకంగా నష్టం అంచనా వేసినట్లు తెలిపారు.


చెదిరిన బతుకులకు బాసట

పరిహారం చెల్లింపులపై హర్షం

మైలవరం, గంపలగూడెం, ఎ.కొండూరు - న్యూస్‌టుడే

ఆకాల వర్షాలకు అతలాకుతలం అయిన జీవితాలు... నీట మునిగిన ఇళ్లలో రోజులపాటు అవస్థలు పడిన ప్రాణాలు... ఇంట్లోకి చేరిన బురద కడుక్కోలేక ఇబ్బందులు...దాదాపు 15 రోజుల పాటు వరద నీటితో సావాసం..ఉపాధి కోల్పోయి ఆసరా కోసం ఆశగా ఎదురు చూస్తున్న మనసులకు ప్రభుత్వం అందించిన చేయూత ఊరటనిస్తోంది. గతంలో ఎప్పుడూ ఇవ్వనంత పరిహారం అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ సాయంపై లబ్ధిదారులు ఆనందోత్సాహాల్లో మునిగి తేలుతున్నారు. వరదలు తగ్గాక నష్టం అంచనాల మొదలు, జాబితాల తయారీ వరకు ప్రభుత్వం తీసుకున్న చర్యలపై సంతోషం వెలిబుచ్చుతున్నారు. వేన్నీళ్లకు చన్నీళ్ల చందంగా ప్రభుత్వ సాయంతో కొంత మేరకు ఇబ్బందులను తొలగించుకోగలమన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు.

సకాలంలో స్పందించింది



వరదలపై ప్రభుత్వం సకాలంలో స్పందించి పరిహారం అందించడం ఆనందంగా ఉంది. నాకున్న 9 ఎకరాల్లో పత్తి, 4 ఎకరాల్లో వరి మాగాణి వరదలకు బాగా దెబ్బతింది. రూ.50 వేలు పరిహారం అందింది.

– చెరుకూరు శ్రీనివాసరావు, కవులూరు

సంతోషంగా ఉంది



భారీ వర్షాలు, వరదకు మా ఇల్లు పడిపోయింది. ప్రభుత్వం వెంటనే రూ.10వేలు ఆర్థిక సాయం చేసింది. మళ్లీ ఇళ్లు కట్టుకోడానికి ఉపయోగపడుతాయి. సంతోషంగా ఉంది.

– మోతే తిరుపతమ్మ, రెడ్డిగూడెం


మాట నిలబెట్టుకున్నారు



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు 5 ఎకరాల్లో సాగు చేసిన పత్తి పంట పూర్తిగా పాడైపోయింది. సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట మేరకు పరిహారంగా రూ.28వేలు బ్యాంక్ ఖాతాకు జమ చేశారు. మాట నిలబెట్టుకున్నందుకు కృతజ్ఞతలు

– వాసిరెడ్డి ప్రతిమ, గంపలగూడెం మండలం నెమలి

అండగా ఉన్నారు



వరదలు పోటెత్తి రెండెకరాల్లో సాగు చేసిన వరి పంటను నిలువునా ముంచేశాయి. సీఎం చంద్రబాబు నష్టపరిహారం పెంచి ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం రూ.20,235 బ్యాంకు ఖాతాకు జమ చేసి అండగా ఉంది.

– పి.కేశవులు, ఎ.కొండూరు మండలం కంభంపాడు

తక్కువ సమయంలోనే ఆదుకున్నారు



దాములూరులో రెండు ఎకరాల్లో పత్తి, 1.5 ఎకరంలో మినుము ముంపునకు గురైంది. పత్తికి ఎకరాకు రూ.వెయ్యి చొప్పున రూ.రెండు వేలు, మినుము ఎకరానికి రూ.6 వేలు చొప్పున రూ.9 వేలు వచ్చాయి. ఇంటి ముంపునకు రూ.25 వేలు, ద్విచక్రవాహనం మరమ్మతులకు రూ.3 వేలు బ్యాంకు ఖాతాలో జమచేశారు. తక్కువ సమయంలో ఆదుకున్న ప్రభుత్వాధికారులకు రుణపడి ఉన్నాం.

– సుంకర భాస్కరరావు, రైతు, దాములూరు

ప్రభుత్వానికి ధన్యవాదాలు



వరదలో 8 గొర్రెలు, 4 పిల్లలు కొట్టుకుపోయాయి. వాటికి రూ.85 వేలు, మునిగిన ఇంటికి రూ.25 వేల, ఎకరం పత్తి పంట నష్టానికి రూ.10 వేలు నష్టపరిహారంగా ఇచ్చారు. రెండు రోజులుగా రైతుల ఖాతాలకు డబ్బులు జమవుతున్నాయి. రైతుల కష్టాలు అర్థం చేసుకుని వెంటనే స్పందించిన కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు.

– జి.శివయ్య, రైతు, కొటికలపూడి, ఇబ్రహీంపట్నం మండలం

లబ్ధిదారులు ఇళ్లు త్వరగా పూర్తి చేయాలి



మాట్లాడుతున్న బాలాజీ కుమార్

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మండల పరిధిలో గ్రామాల్లో గృహాలు మంజూరైన లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి(జిల్లా ఉద్యాన శాఖ అధికారి) బాలాజీ కుమార్ సూచించారు. శనివారం రెడ్డిగూడెంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మన ఇల్లు - మన గౌరవం కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సూచనలు, సలహాలు అందజేసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచి ఎం.రాణి, ఎంపీడీవో బి.వై.విష్ణు ప్రసాద్, గృహనిర్మాణ శాఖ సిబ్బంది, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సత్వరమే బిల్లులు మంజూరవుతాయి..

పోలిశెట్టిపాడు(ఎ.కొండూరు): మండలంలోని పోలిశెట్టిపాడులో శనివారం సర్పంచి బొల్లెపోగు చిట్టిబాబు అధ్యక్షతన 'మన ఇల్లు మన గౌరవం' గ్రామ సభ నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ.. 2014-19 మధ్య గృహాలు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలు పూర్తి చేసుకుంటే ప్రభుత్వం సత్వరమే బిల్లులు మంజూరు చేస్తుందన్నారు. అప్పట్లో సగం నిర్మాణాలతో నిలిచిన గృహాలను ఇప్పుడు పూర్తి చేసుకున్నా బిల్లులు చెల్లిస్తారన్నారు. గ్రామ ప్రత్యేకాధికారి ఆర్.శ్రీకాంత్, మండల పరిషత్ ఏవో విష్ణు, కార్యదర్శి ఉపేంద్ర తెదేపా నాయకులు వాసం మునియ్య, టి.శ్రీనివాసరెడ్డి, ఎ.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

చెరువులు, కాలువల పూడ్చివేతపై విచారణ



లేఔట్ వద్ద విచారిస్తున్న తహసీల్దార్ లక్ష్మి, కమిషనర్ లోవరాజు

ఈనాడు కథనానికి స్పందన

తిరువూరు, న్యూస్‌టుడే: చెరువులు, కాలువలు పూడ్చివేడయమే కాకుండా కట్లేరు వాగు అంచులో నిబంధనలకు విరుద్ధంగా కరకట్ట కట్టి ప్లాట్లు వేసి విక్రయిస్తుండడంపై 'ఈనాడు'లో ఈనెల 21న 'అక్రమ ఇల చెరలో మగ్గుతున్నాయి' శీర్షికన ప్రచురించిన కథనానికి ఉన్నతాధికారులు స్పందించారు. రెవెన్యూ, పురపాలక శాఖల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహసీల్దార్ లక్ష్మి, కమిషనర్ జి.లోవరాజు శనివారం విచారణ జరిపారు. కట్లేరు వాగు అంచులో కరకట్ట కట్టి వేసిన లేఔట్‌ను పరిశీలించారు.

సైబర్ మోసాలకు గురికావద్దు

మైలవరం, న్యూస్‌టుడే: ప్రజలు సైబర్ మోసాలకు గురికావద్దని సీఐ డి.చంద్రశేఖర్ సూచించారు. కమిషనర్ ఆదేశాల మేరకు మైలవరం సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో ప్రజల చరవాణుల్లో సైబర్ సిటిజన్ యాప్‌ను తమ సిబ్బందితో ఇన్‌స్టాల్ చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. యాప్ ద్వారా అనేక అంశాలపై ప్రజలకు అవగాహన కలుగుతుందని వివరించారు. సైబర్ నేరాల నుంచి కాపాడుకోవడమే గాక, స్నేహితులు, బంధువులను కూడా నేరాల బారిన పడకుండా కాపాడాలని తెలిపారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉంటే నేరాలను పూర్తిగా అదుపు చేయవచ్చన్నారు.

సామాజిక అంశాలపై అవగాహన తప్పనిసరి

కొండపల్లి: సామాజిక అంశాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి.పద్మలత పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర 2047 అనే సాధనలో విద్యా, నైపుణ్యాభివృద్ధి అనే అంశంపై విజయవాడ బిషప్ అజరయ్య హైస్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను శనివారం నిర్వహించారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో పాఠశాలకు చెందిన బండి యశ్విని తృతీయ స్థానం సాధించింది. జిల్లా విద్యాశాఖాధికారి యు.వి. సుబ్బారావు, ఎస్ఎంసీ ఛైర్మన్ షేక్ బజ్‌బీ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు సర్వజనాసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

గుంటూరు వైద్యం : కడుపులో నొప్పి, తీవ్రమైన జ్వరం, కామెర్లు..ఎన్ని ఆసుపత్రుల చుట్టూ తిరిగినా ఫలితం కనిపించక చివరికి సర్వజనాసుపత్రికి వచ్చిన ఓ వ్యక్తికి వైద్యులు అరుదైన శస్త్రచికిత్సతో సాంత్వన కలిగించారు. జీజీహెచ్‌లో శనివారం సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగాధిపతి వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంకు చెందిన ఎం.వెంకటేశ్వరరావు గత కొన్నాళ్లుగా కామెర్ల వ్యాధితో బాధపడుతున్నారు. స్టెంట్ అమర్చినా..ఫలితం లేనందున అనేక ఆసుపత్రులకు వెళ్లినా తగ్గలేదు. ఇటీవల జీజీహెచ్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగానికి రాగా వైద్య పరీక్షలు నిర్వహించగా క్లోమ గ్రంథి క్షీణించి పిత్తాశయనాళం మూసుకుపోయినట్లు గుర్తించామన్నారు. వెంటనే సర్జరీ చేయాలని జాప్యం జరిగితే అత్యంత ప్రమాదకరంగా కూడా పరిణమించొచ్చన్నారు. అందువల్ల ఈనెల 18న సర్జరీ చేశామన్నారు. దీన్ని వైద్య పరిభాషలో క్రానిక్ పాంక్రియాటైటిస్, బినైన్ బిలియరీ స్ట్రిక్చర్ అపరేషన్ సైడ్ టు సైడ్ అంటారని తెలిపారు. ఇది అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సని వివరించారు. సర్జరీ విజయవంతమైనందున రోగిని శనివారం ఆసుపత్రి నుంచి డిశ్ఛార్జి చేసినట్లు తెలిపారు. కోటి వెంటకేశ్వరరావుతోపాటు సత్యదేవ్, వంశీ, పోలయ్య, శాంసన్‌దేవ్, శ్వేత, దీప్తి, శాలిని పాల్గొన్నారు.

పట్టుమని పదిరోజులూ రాకపోకలు సాగట్లేదు

గంపలగూడెం, న్యూస్‌టుడే: వినగడప వంతెన వద్ద ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. గత రెండు నెలల్లో పట్టుమని పది రోజులుగా కూడా మళ్లింపు రోడ్డుపై రాకపోకలు సాగలేదు. కట్లేరుకు వస్తున్న వరదలతో మళ్లింపు రోడ్డుకు గండ్లు పడడం తదుపరి రోజులు తరబడి ప్రయాణాలు నిలిచిపోవడం మామూలైపోయింది. ఈ వారంలోనే నాలుగు రోజులు వంతెన వద్ద ప్రయాణ ఇబ్బందులు తలెత్తాయి. శనివారం కూడా రహదారిపై ప్రవహిస్తున్న నీటిలోనే వాహనదారులు ప్రమాదకరమైన ప్రయాణాలు సాగించారు. ఇటీవలే అధికారులు గ్రావెల్, కంకర పోసి తాత్కాలిక మరమ్మతులు చేయించారు. మళ్లీ శుక్రవారం వచ్చిన వరదకు రహదారిపై పోసిన గ్రావెల్, కంకర నీటిలో కొట్టుకుపోయి కొంత దూరం గండ్లు పడ్డాయి. ఆగస్టు, సెప్టెంబరులో వంతెన వద్ద గండ్లు పడినప్పుడు తాత్కాలిక మరమ్మతులు చేసినందుకు రూ.25 లక్షలు మంజూరు చేయాలని ఆర్అండ్‌బీ అధికారులు ఇటీవలే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఏమైనా వంతెన సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంలేదని ప్రజలు మండిపడుతున్నారు.



వినగడప వంతెన వద్ద మళ్లింపు రోడ్డుపై వాహనదారుల అవస్థలు ఇలా

పురపాలిక కార్మికుల సేవలు మరువలేనివి

కొండపల్లి, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని సీఐటీయూ మండల కార్యదర్శి మహేష్ అన్నారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు వరద బాధితుల సహాయార్థం మున్సిపాలిటీ కార్మికులకు శనివారం భోజన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొవిడ్ సమయంలో, వరదల బీభత్సంలో ప్రాణాలకు తెగించి పారిశుద్ధ్య పనులు నిర్వహించిన కార్మికులకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉన్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు వాసుదేవన్, కొండలరావు, పాపయ్య, ఐద్వా నాయకులు పార్వతి, అప్పారావు, దేవుళ్లు, రమణ తదితరులు పాల్గొన్నారు.

వైకాపా నాయకుల నిరసన

తిరువూరు: వైకాపా అధిష్ఠానం పిలుపు మేరకు పార్టీ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో నిరసన ప్రదర్శన చేశారు. స్థానిక శ్రీవేంకటాచలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వైకాపా నియోజకవర్గ కన్వీనర్ నల్లగట్ల స్వామిదాసు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

శేషాచల శ్రీనివాసుడి ఆలయానికి విరాళం

పెనుగొలను(గంపలగూడెం): మండలంలోని మెట్టగుట్ట శేషాచల శ్రీనివాసస్వామి ఆలయానికి ఖమ్మానికి చెందిన నాగుబండి భిక్షం, వెంకటేశ్వరరావు, కిరణ్ తమ తల్లిదండ్రులైన రంగయ్య, లక్ష్మీకాంతం జ్ఞాపకార్థం రూ.51 వేలు విరాళం ఇచ్చినట్లు కమిటీ సభ్యులు కె.నాగేశ్వరరావు తెలిపారు.

కల్యాణ మండపం నిర్మాణానికి..

విస్సన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక ఎన్ఎస్‌పీ కాలువ సమీపంలోని రామాలయంలో నూతనంగా చేపట్టిన కల్యాణ మండపం నిర్మాణానికి కంటే కొండయ్య, వెంకటలక్ష్మి దంపతులు రూ.25 వేలు, బట్టు పద్మనాభప్రసాద్, విజయ రూ.13,500, బట్టు రామకృష్ణ, వరలక్ష్మి రూ.13,500, నెక్కుడపు వేణుగోపాలకృష్ణ, శ్రీలక్ష్మి రూ.5 వేలు, బాల అప్పారావు, శ్రీలత రూ.5 వేలు చొప్పున విరాళాలను అందజేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు పలగాని పుల్లారావు, పర్వతం నారాయణరావు వారిని అభినందించారు.

ట్యాబ్‌లతో బోధన ఉత్తమం

ఇబ్రహీంపట్నం: సాధారణ బోధన కన్నా ట్యాబ్, యాప్‌లతో విద్యార్థులకు బోధించడం ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు సులభంగా అర్థమవుతుందని సమగ్ర శిక్షా సహిత విద్యా కో-ఆర్డినేటర్ అన్నపూర్ణ అన్నారు. ట్యాబ్‌ల వినియోగం, యాప్‌ల బోధనపై ఉపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు.

రహదారి అభివృద్ధి పనులు ప్రారంభం

మైలవరం: పొందుగలలోని పలు ప్రాంతాల్లో సీసీ రహదారి అభివృద్ధి పనులను ఆ గ్రామ తెదేపా నాయకులు ప్రారంభించారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, నరేగా ద్వారా గ్రామానికి రూ.40 లక్షలను కేటాయించగా పనులను నిర్వహిస్తున్నట్లు నాయకుడు బి.సుధాకర్ తెలిపారు.

విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు

బ్రహీంపట్నం(గ్రామీణం): కాచవరం మండలపరిషత్తు పాఠశాల విద్యార్థులకు శనివారం వైద్యఆరోగ్య సిబ్బంది హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి వారి ఎత్తు బరువులు పరీక్షించి నమోదు చేశారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ స్పందన, హెచ్ఎం నాగమల్లేశ్వరి ఉపాధ్యాయులు ఇర్ఫాన్ పాషా, భవాని ఆశా కార్యకర్తలు సీతా జ్యోతి పాల్గొన్నారు.

ముగ్గురికి రిమాండ్

జి.కొండూరు: మండలంలోని కోడూరులో పాత కక్షల నేపథ్యంలో హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు జి.కొండూరు పోలీసులు తెలిపారు. వారి సమాచారం

అవీ ఇవీ

మేరకు భక్కతట్ల నాగప్రవీణ్‌కుమార్ అతని స్నేహితులు రాజులపాటి రాంబాబు, పామర్తి శివాజీలు గత రాత్రి గ్రామానికి చెందిన కొలుసు జమలయ్యపై మద్యం మత్తులో విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డారు. గాయపడిన జమలయ్య శనివారం జి.కొండూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. అనంతరం నిందితులను అదుపులోకి తీసుకుని నూజివీడు కోర్టులో హాజరు పరచగా, వారికి 14 రోజులు రిమాండు విధించినట్లు ఎస్సై సతీష్‌కుమార్ తెలిపారు.

పీఆర్టీయూ నూతన కార్యవర్గం

గంపలగూడెం, న్యూస్‌టుడే: పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నేరెళ్ల రంగనాథ్, జె.రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం రాత్రి గంపలగూడెంలో జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో నూతన కమిటీని సభ్యులు ఎన్నుకున్నారు.

స్వచ్ఛత సాధనకు సహకరించండి

తిరువూరు: పట్టణంలో స్వచ్ఛత సాధనకు ప్రజలు సహకరించాలని కమిషనర్ జి.లోవరాజు విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛతా హీ సేవా - 2024 కార్యక్రమంలో భాగంగా శనివారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు పట్టణ ప్రధాన వీధుల్లో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుర్రి జగదీశ్ పాల్గొన్నారు

సామూహిక సీమంతం



జాతీయ పోషకాహార మాసోత్సవం సందర్భంగా ఐసీడీఎస్ అధికారుల ఆధ్వర్యంలో శనివారం గంపలగూడెం ప్రధాన పాఠశాల ఆవరణలో 33 మంది గర్భిణులకు సీమంతం చేశారు. దాతల సౌజన్యంతో చీరలు, జాకెట్లు, ఫలాలు, పసుపు, కుంకుమ, గాజులు సంప్రదాయంగా అందజేసి ఆశీర్వదించారు. తహసీల్దారు రాజేశ్వరి, సీడీపీవో సత్యవతి, వైద్యాధికారిణి భార్గవి, సర్పంచి పుల్లమ్మ, ఉపసర్పంచి కె.నాగరాజుగుప్తా, తెదేపా మండల, గ్రామ శాఖల అధ్యక్షులు ఆర్.వీరారెడ్డి, కె.రవికుమార్, సూపర్‌వైజర్ వై.మునిలక్ష్మి, వార్డు సభ్యుడు ఎల్.రామకృష్ణ, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగినులు, ఆయాలు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, గంపలగూడెం**

బాధిత కుటుంబానికి సాయం

విస్సన్నపేట: ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన తెదేపా మాజీ సర్పంచి భూక్యా శ్రీరాములు కుటుంబానికి తెదేపా నాయకులు శనివారం రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. ఎన్.వెంకటేశ్వరరావు, ఎన్టీ వెంకటేశ్వరరావు, ఎన్ఆర్ఐ వల్లభనేని గిరి, ఎన్.శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, రామకృష్ణ, రాణి, వేమన, రాణిసురేశ్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మైలవరం డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ తన సిబ్బందితో శనివారం సాయంత్రం నాలుగు బృందాలుగా ఏర్పడి అక్రమంగా తరలిస్తున్న ఇసుక రీచ్‌ల వద్ద దాడులు చేశారు. ఈ దాడుల్లో రెడ్డిగూడెం మండలంలోని రెడ్డిగూడెం కోతుల వాగువద్ద ఎలాంటి బిల్లులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్‌లు పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ డివిజన్‌లో జూదం, కోడిపందేలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే 94440 906871, 83329 83805, 94407 96447 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

నేత్రదానం



ఝాన్సీలక్ష్మి (పాత చిత్రం)

తిరువూరు, న్యూస్‌టుడే: స్థానిక శాంతినగర్‌కు చెందిన ఏపీఎస్ఆర్టీసీ ఎన్ఎంయూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పాటిబండ్ల సీతాపతిరావు సతీమణి ఝాన్సీ లక్ష్మీ (78) అనారోగ్యంతో శనివారం కన్నుమూశారు. ఆమె కుమారుడు పీవీఎన్ ప్రసాద్, కుమార్తె రజని తమ తల్లి నేత్రాలు దానం చేసేందుకు ముందుకు వచ్చారు. లయన్స్‌క్లబ్ ప్రతినిధుల ద్వారా ఎస్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి సమాచారం అందించారు. వారు తిరువూరుకు వచ్చి మృతురాలి నుంచి కార్నియాలు సేకరించి తీసుకెళ్లారు.

మధిర బ్రాంచి కెనాల్‌కు 838 క్యూసెక్కుల సాగర్‌జలాలు

గంపలగూడెం, న్యూస్‌టుడే: ఎన్నెస్పీ రెండో జోన్ పరిధిలోని మధిర బ్రాంచి కెనాల్‌కు శనివారం ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కప్పలబంధం నియంత్రిక నుంచి 838 క్యూసెక్కుల సాగర్‌జలాలు విడుదల చేసినట్లు ఏఈలు సత్యరవి కిశోర్, మహేష్ తెలిపారు. గంపలగూడెం మండల సరిహద్దులోని 23వ కి.మీ వద్దకు 160 క్యూసెక్కులు వచ్చాయన్నారు. దిగువున మేజర్ల వారీగా గంపలగూడెం-20, ఊటుకూరు-30, పెదకొమిర, మధిర, నిదానపురం మేజర్లకు 10 క్యూసెక్కుల చొప్పున సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం నీటి సరఫరా మేజర్ కాల్వలకు పెరుగుతుందన్నారు.

దాటలేకున్నాం.. గండ్లు పూడ్చండి

జి.కొండూరు, న్యూస్‌టుడే

కోతకు గురైన రోడ్లతో ప్రజల అవస్థలు

ఇటీవల వరద ఉధృతికి మండలంలోని గ్రామాల్లో రహదారులకు గండ్లు పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఒక వైపు కవులూరు నుంచి వెలగలేరు మీదుగా విజయవాడ చేరుకునే రహదారి వరద తాకిడికి పూర్తిగా రాకపోకలు నిలిచాయి. దీంతో ఆ మీదుగా విజయవాడ వెళ్లే విద్యార్థులు, చిరు వ్యాపారులు, రైతులు, కూలీలు ప్రయాణానికి తీవ్ర అసౌకర్యమేర్పడింది. దాదాపు 20 రోజులు గడుస్తున్నా కోతకు గురైన రహదారి దుస్థితి పట్టించుకునే నాథుడే లేడని కవులూరు, వెలగలేరు గ్రామస్థులు వాపోతున్నారు. ఈ రహదారికి పడిన గండి పూడ్చేందుకు అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో తెలియక పాదచారులు, వాహన చోదకులు సతమతమవుతున్నారు. ఈ విషయమై పంచాయతీ రాజ్ సహాయక ఇంజినీర్ వివరణ కోరగా సత్వరమే తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రాకపోకలు పునరుద్ధరిస్తామన్నారు.



కవులూరు వెలగలేరు గ్రామాల రహదారి దుస్థితి

విస్తరణ ప్రశ్నార్థకంగా మారడంతో మునగపాడు, సున్నంపాడు, తెల్లదేవరపాడు, గంగినేని, దుర్గిరాలపాడు ప్రజలు ఈ వంతెన మీదుగా ప్రయాణిస్తున్నారు. వరద తాకిడికి వంతెన ఖానా పూర్తిగా కొట్టుకుపోవడంతో ప్రత్యామ్నాయం లేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఆయా లోయ గ్రామాలకు చేరుకోవాలంటే జి.కొండూరు పోలీస్‌స్టేషన్ మీదుగా నిర్మించిన మార్గంలో ప్రయాణించాల్సిందే. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మండలంలోని కోతకు గురైన రహదారులపై దృష్టి పెట్టి రాకపోకలను మండల గ్రామాల ప్రజలు పునరుద్ధరించాలని కోరుతున్నారు. ఈ విషయమై ఆర్అండ్‌బీ సహాయక ఇంజినీర్ హుస్సేనీని వివరణ కోరగా గడ్డమనుగు నుంచి మునగపాడు వరకు బైపాస్ రోడ్డు మరమ్మతుల్లో భాగంగా నిర్మాణం జరుగుతుందని తెలిపారు.

మరో వైపు మునగపాడు బైపాస్‌లో

మునగపాడు బైపాస్‌లో గడ్డమణుగు మోటరుగడ్డ సమీపంలో పులివాగు పై వంతెన వరద ధాటికి కోతకు గురైంది. దీంతో ఒక వైపు ఖానా పూర్తిగా కొట్టుకుపోయి మండల గ్రామాల ప్రజలు జి.కొండూరు చేరుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. ఇప్పటికే కేజీవై రహదారి



గడ్డమణుగు మోటరుగడ్డ సమీపంలో కొట్టుకుపోయిన వంతెన ఖానా

విజయవాడ తూర్పు

విజయవాడ ఆర్డీవో చైతన్య బాధ్యతల స్వీకరణ

కృష్ణలంక, న్యూస్‌టుడే: విజయవాడ రెవెన్యూ డివిజనల్ అధికారిగా నియమితులైన కావూరి చైతన్య సబ్ కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో శనివారం బాధ్యతలు స్వీకరించారు. చింతూరు ఆర్డీవోగా, ఇన్‌ఛార్జ్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా పనిచేసిన చైతన్యను సాధారణ బదిలీలో భాగంగా విజయవాడ ఆర్డీవోగా నియమించారు. బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవోను సబ్ కలెక్టరేట్ ఏవో హేమ కుమారి, విజయవాడ సెంట్రల్ తహసీల్దార్ సూర్యారావు, సబ్ కలెక్టరేట్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

గుండెనొప్పిని అశ్రద్ధ చేయొద్దు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: గుండెనొప్పిని అశ్రద్ధ చేస్తే పరిస్థితి విషమిస్తుందని, వెంటనే చికిత్స తీసుకోవాలని రైల్వే ఆస్పత్రి సీఎంఎస్ డాక్టర్ సౌరిబాలా అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా శనివారం ఆస్పత్రిలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. గుండె వైద్య నిపుణులు డాక్టర్ షైనీ బీల్లా మాట్లాడుతూ చాలామంది గ్యాస్ అనుకొని గుండె నొప్పిని అశ్రద్ధ చేస్తారని, సకాలంలో చికిత్స అందించకపోతే రోగి ప్రాణాపాయ స్థితికి చేరే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. డాక్టర్ పూర్ణచంద్రరావు, ఏసీఎంఎస్ డాక్టర్ జయదీప్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM 80085 74652

స్పందనకు వందనం

✦ మూడో డివిజన్ కడియాల రామకృష్ణారావు వీధిలోని కాలువల్లో మురుగు నీరు పోవడం లేదని, దుర్వాసన వస్తుందంటూ స్థానిక నివాసి లక్ష్మి మేమున్నాం...మీకు తోడుగా ద్వారా శానిటరీ అధికారి ఆంథోని దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో పూడిక తీయించి దోమల మందు చల్లించారు.

✦ మూడో డివిజన్ కరెన్సీనగర్ డీవీ రావు రోడ్డు కూడలి వద్ద 3-14/10వ విద్యుత్ స్తంభానికి దీపం లేదని స్థానిక నివాసి శ్రీనివాసరావు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా ఏఈ నారాయణ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు.

? మహానాడు రోడ్డు జువారీ సిమెంట్ ఎదురుగా తాగునీటి పైపులు పగిలి కృష్ణా జలాలు వృథా అవుతున్నాయి. - సతీష్

✔ మరమ్మతులు చేయిస్తాం -నాగేశ్వరరావు, ఏఈ

– న్యూస్‌టుడే, కరెన్సీనగర్

ఔట్‌ఫాల్ డ్రెయిన్లు శుభ్రంగా ఉంచాలి

చిట్టినగర్, న్యూస్‌టుడే: నగరంలోని ఔట్‌ఫాల్ డ్రెయిన్లలో మురుగు ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. 46వ డివిజన్ పాల ఫ్యాక్టరీ సమీపంలోని డ్రెయిన్లను ఆయన శనివారం పరిశీలించి మాట్లాడారు. నగరంలోని మూడు సర్కిళ్లలో ఉన్న మేజరు, చిన్న డ్రెయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు సూచించారు. ప్రజారోగ్య, ఇంజినీరింగ్ విభాగం సమన్వయంతో ముందుకు సాగాలని చెప్పారు. సీఎంహెచ్‌వో రత్నావళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ రామ్మోహన్, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, ఈఈ ఏ.ఎస్.ఎన్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే పరిహారం..
బాధితుల దరహాసం

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే



ఇటీవల కృష్ణా నది నీరు, బుడమేరు వరద ఉద్ధృతికి ఇళ్లు, వాహనాలు, దుకాణాలు మునిగిపోయాయి. తీవ్ర నష్టం వాటిల్లింది. సీఎం చంద్రబాబు నగరంలోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఒకవైపు నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ.. మరోవైపు ప్రత్యేక బృందాలతో నష్ట గణన చేయించారు. అతి తక్కువ సమయంలోనే నష్ట పరిహారాన్ని బాధితుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. వ్యాపారాలు, దుకాణాలు పునఃప్రారంభానికి పరిహారం ఉపయోగపడిందని బాధితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం అండగా నిలిచింది



రామలింగేశ్వరనగర్ ఎర్ర పోతు వీధిలో కొన్నేళ్ల నుంచి కిరాణా దుకాణం నిర్వహిస్తూ జీవిస్తున్నా. వరదకు ఇల్లు, దుకాణం మునిగిపోయాయి. సామగ్రి పాడైపోయింది. బయట అప్పు తీసుకొని సరకులు తెచ్చి మళ్లీ వ్యాపారం ప్రారంభించా. ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చినట్లే ఇంటికి రూ.25 వేలు బ్యాంక్ ఖాతాలో వేసి అండగా నిలిచారు. – లీలావతి

గత ప్రభుత్వంలో నామమాత్రమే



వైకాపా ప్రభుత్వ హయాంలోనూ వరద వచ్చింది. ఇళ్లు మునిగినా గుర్తించారు. పేర్లు రాసుకొని వెళ్లారు. పరిహారం ఇవ్వలేదు. బియ్యం, ఉల్లిపాయలతో సరిపెట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద మనసు చేసుకొని ఇల్లు మునిగిన వారికి రూ.25 వేలు చొప్పున సాయం అందించి అండగా నిలిచారు. కష్ట సమయంలో పరిహారం ఎంతో ఉపయోగపడింది – వెంకటేశ్వరమ్మ

సేవలు బాగు



వరద వేళ సీఎం చంద్రబాబు మా ప్రాంతంలో తిరిగారు. కలెక్టరేట్‌లో ఉండి పర్యవేక్షించారు. అందుకే అధికారులు సమర్థంగా పని చేశారు. ఆహార పొట్లాలు, పాల ప్యాకెట్లు అందించి ఆకలి తీర్చారు. నష్టపోయిన వారందరికీ పరిహారాన్ని అందించి చేయూతనిచ్చారు. – అబ్దుల్ లతీఫ్

త్వరగా పరిహారం జమ



వరదకు ఇళ్లు, వాహనాలు, సామగ్రి మునిగిపోయాయి. ఎందుకూ పనికి రాకుండా పోయాయి. ఒక్కొక్కరూ ఒక్కో రూపంలో నష్టపోయారు. ఏమి చేయాలో అర్థం కాక తీవ్ర ఆందోళనలో ఉన్నాం. ఇలాంటి స్థితిలో బాధితులకు చంద్రబాబు వెంటనే పరిహారాన్ని అందించి ఆదుకున్నారు. ఇప్పటివరకు ఏ సర్కారూ ఇంత త్వరగా నష్టపరిహారం అందించ లేదు. – టి.సుబ్బారావు

కష్టాలు తెలిసిన సీఎం



ప్రకృతి విపత్తులు వస్తే హెలీకాప్టర్లలో తిరుగుతూ పరిశీలించే నాయకులను చూశాం. అధికారులు పంపించిన జాబితా చూసి ఏదో కొద్దిగా పరిహారం ఇచ్చి సరిపెట్టేవారు. చంద్రబాబు వరద సమయంలో విజయవాడలోనే ఉన్నారు. బాధిత ప్రాంతాల్లో పర్యటించారు. ఇబ్బందులు ప్రత్యక్షంగా చూశారు. వెంటనే పరిహారం అందించి ఆదుకున్నారు. – లక్ష్మీనర్సమ్మ

సత్వరమే స్పందన



గత సీఎం బటన్ నొక్కడమే కానీ ఖాతాల్లోకి నగదు పడేది కాదు. మాటలు చెప్పి కాలయాపన చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం బటన్ నొక్కగానే పరిహారాన్ని మా బ్యాంక్ ఖాతాల్లోకి వేయించారు. చెప్పడం కాదు చేసి చూపించారు. ప్రస్తుత పరిస్థితిలో వరద నష్ట పరిహారం ప్రస్తుతం మాకు ఎంతో ఉపయోగపడింది. – జక్కయ్య

సరస్వతి గోరా జీవితం ఆదర్శనీయం

పటమట, న్యూస్‌టుడే: సమాజంలో అసమానతలు, స్త్రీ సమస్యలు అర్థం చేసుకుంటూ, వాటిని పరిష్కరించే దిశగా సాగిన సరస్వతి గోరా జీవితం ఆదర్శనీయమని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి పేర్కొన్నారు. శనివారం బెంజ్ సర్కిల్ సమీపంలోని నాస్తిక కేంద్రంలో సరస్వతి గోరా జయంతి సభ నిర్వహించారు. రమాదేవి మాట్లాడుతూ... సమాజంలో అణగారిన వర్గాల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. సరస్వతి గోరాని స్ఫూర్తిగా తీసుకొని వాటిపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. నాస్తిక కేంద్రం సభ్యులు నియంత, వర ప్రసాద్, మారు, హరి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అక్షరాభ్యాసం వేడుకలు

బెంజిసర్కిల్(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులోని నలంద విద్యానికేతన్‌లో శనివారం చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. సరస్వతి పూజలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

స్వర్ణ తాపడం పనులకు విరాళం

ఇంద్రకీలాద్రి: దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం స్వర్ణతాపడం పనులకు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌కు చెందిన శివరామరాజు రూ.1,00,116 విరాళాన్ని శనివారం అందజేశారు. దేవస్థానం ఈవో రామారావు వారికి విరాళం రసీదుతో పాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

వరద నష్టాల నమోదులో లోపాలు సరి చేయండి



నిరసన తెలుపుతున్న బాధితులతో బాబూరావు

కృష్ణలంక, న్యూస్‌టుడే: వరద నష్టాల నమోదులో లోపాలు సరి చేసి అందరికీ ఆర్థిక సహాయం అందించాలంటూ శనివారం బాధితులు ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. వారికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు, జిల్లా కార్యదర్శి డీవీ కృష్ణ తదితరులు సంఘీభావం తెలిపారు. నాయకులు మాట్లాడుతూ... బుడమేరు, కృష్ణానది వరదతో సర్వస్వం కోల్పోయిన బాధితుల్లో కొందరికి 28 రోజులు గడుస్తున్నా న్యాయం జరగలేదన్నారు. కార్యాలయాలు, నాయకుల చుట్టూ బాధితులు తిరిగి సహనం కోల్పోతున్నా సమాధానం చెప్పేవారు కరవైనట్లు పేర్కొన్నారు. ప్రజల ఫిర్యాదులను అధికారులు స్వీకరించడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి మాటలకు... క్షేత్రస్థాయి పరిస్థితులకు పొంతన లేదని ఆవేదన చెందారు. నష్ట గణన తప్పులతడకగా సాగిందని ఆరోపించారు. బాధితుల పట్ల ప్రజాప్రతినిధులు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని లోపాలు సరిదిద్దాలని సూచించారు. మళ్లీ సచివాలయాల వద్ద దరఖాస్తులు స్వీకరించి అందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎంకు చెందిన కె.శ్రీదేవి, పీవీ ఆంజనేయులు, కె.కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



పోటీలు ప్రారంభిస్తున్న ఉమామహేశ్వరి, జోజిరెడ్డి తదితరులు

సృజనాత్మకత ఎదుగుదలకు పునాది

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: సృజనాత్మక ఆలోచనలకు సాంకేతిక పరిజ్ఞానం తోడైతే పరిశ్రమలు ప్రగతిపథంలో పయనిస్తాయని ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్‌పర్సన్ పి.ఉమామహేశ్వరిదేవి అన్నారు. ఆంధ్రా లయోల ఇంజినీరింగ్ కళాశాలలో 'ఎపిస్టెమికాన్' పేరుతో జాతీయ సదస్సు శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె విద్యార్థి దశలోనే ఉద్యోగ అవకాశాలను వెతుక్కోవడం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా మారడంపై మాట్లాడారు. విద్యార్థులకు పోస్టర్, ప్రాజెక్ట్, టెక్నికల్ క్విజ్, స్పాట్ ఈవెంట్స్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 513 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల రెక్టార్ ఫాదర్ పీఆర్ జాన్, డైరెక్టర్ జోజిరెడ్డి, బాలస్వామి, ప్రిన్సిపల్ మహేష్, ఈఈఈ విభాగాధిపతి నవీన్ కుమార్, ఐటీ విభాగాధిపతి వి.విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

విద్యార్థులకు అండగా నిలవడమే లక్ష్యం



చెక్కులు అందుకున్న విద్యార్థులతో కృష్ణారావు, శ్రీనివాస్ తదితరులు

ఆటోనగర్, న్యూస్‌టుడే: పేద విద్యార్థుల చదువుకు ఆర్థికంగా అండగా నిలవడమే లక్ష్యంగా సూరపనేని సంక్షేమ సంఘం పని చేస్తుందని అధ్యక్షుడు సూరపనేని వెంకట కృష్ణారావు అన్నారు. శనివారం ఆటోనగర్ ఎగ్జిబిషన్ సొసైటీ హాల్‌లో సూరపనేని సంక్షేమ సంఘం 25వ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కృష్ణారావు మాట్లాడుతూ.. సంఘం ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఇప్పటివరకు రూ.28.49 లక్షల విలువైన సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ ఏడాది 11 మంది విద్యార్థులకు ఉన్నత చదువుల నిమిత్తం రూ.2,97,000 ఆర్థిక సాయం చేశారు. వెంకట కృష్ణారావు, చంద్రశేఖర్, వెంకట సత్యనారాయణ, రవీంద్ర ఠాగూర్, రామకృష్ణారావు, రాఘవేంద్రరావు, రామకృష్ణ ప్రసాద్, సత్యనారాయణ ప్రసాద్ దంపతులను సూరపనేని కురు వృద్ధుల పేరుతో సన్మానించారు. ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వాక్‌థాన్‌లో మణిపాల్ వైద్యులు

గుండె జబ్బులపై అవగాహన

తాడేపల్లి, న్యూస్‌టుడే: గుండె జబ్బులపై అవగాహన కల్పిస్తూ తాడేపల్లి మణిపాల్ వైద్యశాల ఆవరణలో శనివారం వాక్‌థాన్ నిర్వహించారు. ప్రస్తుత జీవనశైలిలో చాలామంది వ్యక్తులు చిన్న వయసుతోనే గుండె జబ్బులతో జీవితాన్ని కోల్పోతున్నట్లు వైద్యశాల డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి తెలిపారు. కొవిడ్ మహమ్మారి తరువాత ఈ వ్యాధుల సంఖ్య పెరిగిందన్నారు. వరల్డ్ హార్ట్‌డే పురస్కరించుకుని వాక్‌థాన్ చేపట్టినట్లు తెలిపారు. గుండె పరీక్షల్లో భాగంగా ఆరోగ్య ప్యాకేజీలు రూ.3,999, రూ.5,999, రూ.9,999లకు అక్టోబర్ 10 వరకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. వైద్య నిపుణులు మురళీకృష్ణ మాట్లాడుతూ నడకతోనే మన గుండెకు పూర్తి ఆరోగ్యం సాధ్యపడుతుందన్నారు. గుండె వైద్య నిపుణులు నర్రా సందీప్, దిలీప్, రట్టి, లక్ష్మి, నవ్య, శ్రీనివాసబాబు, సమరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



కోలాటం ఆడుతున్న విద్యార్థినులు



అలరించిన సాంస్కృతికోత్సవాలు

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : దసరా సాంస్కృతికోత్సవాలను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సిద్ధార్థ ఆడిటోరియంలో శనివారం నిర్వహించారు. కోలాట ప్రదర్శనలో వివిధ కళాశాలల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తులు ధరించారు. పోటాపోటీగా కోలాటం ఆడి ఆహూతులను అలరించారు. అమ్మవారి వేషధారణలు ఆకట్టుకున్నారు. పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ బహుమతులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. . విద్యార్థులు చదువుతో పాటు కళల్లోనూ రాణించాలని, మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలని కోరారు. సిద్ధార్థ మహిళా డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ ఎస్.కల్పన, పద్మజ, విశ్రాంత ప్రిన్సిపల్ టి.విజయలక్ష్మి రావి శారద, పి.మురళీకృష్ణ, జి.వాణి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మానూస్- 2కే24 పోటీలు



వరుణ్ చౌదరి, జుబైదా

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఆంధ్రా లయోల కళాశాల బీబీఏ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులు నిర్వహించిన 'మానూస్-2కే24' పోటీలు శనివారంతో ముగిశాయి. మిస్టర్ మానూస్‌గా కేఎల్ విశ్వవిద్యాలయం విద్యార్థి వరుణ్ చౌదరి, మిస్ మానూస్‌గా కేఎల్ విశ్వవిద్యాలయానికి చెందిన జుబైదా ఎంపికయ్యారు. ముగింపు వేడుకలకు ఘంటసాల సంగీత కళాశాల నృత్య అధ్యాపకురాలు భాగవతుల సౌమ్య హాజరై బహుమతులు అందజేశారు. కళాశాల డీన్ ఫాదర్ మిల్కీయోర్, బీబీఏ విభాగాధిపతి డి.ఉమాకుమారి, మానూస్ కన్వీనర్ డి.శ్రవణ్‌కుమార్ పర్యవేక్షించారు.

అసత్య ప్రచారం తగదు

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : తిరుమల లడ్డూ విషయంలో చంద్రబాబు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు వైకాపా జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్బీపేట వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాలనలో వైఫల్యం చెందిన చంద్రబాబు.. లడ్డూలో కల్తీ జరిగిందని అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఆలయం వద్ద ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ఉప మేయర్ బెల్లం దుర్గ, నాయకుడు పోతిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపికైన క్రీడాకారులతో జట్టు ఎంపిక కమిటీ సభ్యులు

సెపక్ తక్రా పోటీలకు జిల్లా జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా పెదమక్కెన జడ్పీహెచ్ స్కూల్‌లో వచ్చే నెల 1, 2వ తేదీల్లో జరిగే రాష్ట్ర స్కూల్ గేమ్స్ అండర్-19 బాలబాలికల సెపక్ తక్రా ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే జిల్లా జట్టును జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి వి.రవికాంత వెల్లడించారు. పటమటలోని కేబీసీ జడ్పీహెచ్ స్కూల్‌లో శనివారం జిల్లా జట్టు ఎంపిక పోటీలు నిర్వహించామన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని క్రీడాకారులు తలపడ్డారు. వారిలో ప్రతిభ గల క్రీడాకారులను ఎంపిక చేశామని పేర్కొన్నారు.

✦ బాలుర జట్టు: కె.గణేష్, ఎం.సాయి సిద్ధార్థ, బి.రామ్‌కిషోర్, కె.నరేష్, వై.గుణశేఖర్ (కేబీసీ జడ్పీహెచ్ స్కూల్, పటమట)

✦ బాలికల జట్టు: బి.ఉమాదేవి, టి.యామినిదేవి, ఆర్.అమృత, పి.మహేశ్వరి, బి.జ్ఞాపిక (కేబీసీ జడ్పీహెచ్ స్కూల్, పటమట)

2న మెగా ఉచిత వైద్య శిబిరం

ఆటోనగర్, న్యూస్‌టుడే: వచ్చే నెల 2న ఆటోనగర్ వందడుగుల రోడ్డులోని మెస్సీయ ఫెలోషిప్ చర్చిలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు మెస్సీయ ఫెలోషిప్ సంస్థ ఛైర్మన్ సజ్జా రత్నకుమార్ తెలిపారు. శనివారం చర్చిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వరద బాధితులకు పది రోజుల పాటు ఆహారం, నిత్యావసర కిట్లు, దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనారోగ్య బాధితుల కోసం వచ్చే నెల 2న ఉదయం 8 గంటల నుంచి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, దంతాలు, కీళ్లు, గైనకాలజీ, పల్మనాలజీ, గ్యాస్ట్రో, ఈఎన్‌టీ వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. ఉచితంగా మందులు అందజేస్తామని పేర్కొన్నారు. వైద్య శిబిరం కరపత్రం ఆవిష్కరించారు.

బాధితులందరినీ ఆదుకోవాలని వినతి

భవానీపురం: వరద బాధితులందరినీ ఆదుకోవాలని మంత్రి కందుల దుర్గేష్‌కు జనసేన నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం విజయవాడలో మంత్రిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. పార్టీ పశ్చిమ నాయకురాలు తిరుపతి అనూష మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో సర్వే జరగలేదని తెలిపారు. కొంతమందికి మాత్రమే నష్టపరిహారం నగదు వచ్చాయని, మిగిలిన వారికి జమ కాలేదన్నారు. సురేష్, గౌరీ శంకర్, ఎం.దేవకీ, నాగకృష్ణ పాల్గొన్నారు.

జాషువా రచనలు.. సామాజిక ప్రయోజనాంశాలు



గుర్రం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాజేష్, నాగరాజ్యలక్ష్మి, మనోరంజని తదితరులు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : పీబీ సిద్ధార్థ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో కవికోకిల గుర్రం జాషువా జయంతిని శనివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ప్రముఖ విద్యావేత్త ఆచార్య వెలవోలు నాగరాజ్యలక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ... సామాజిక ప్రయోజనాన్ని ఆశించి జాషువా ఎన్నో రచనలు చేశారని గుర్తు చేశారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నా... వాటిని అధిగమించి తన కవితా ప్రతిభతో నవయుగ కవిచక్రవర్తిగా ఖ్యాతి సాధించారని తెలిపారు. డీన్ ఆచార్య రాజేష్ సి.జంపాల, వైస్ ప్రిన్సిపల్ మనోరంజని, తెలుగు విభాగాధిపతి ఎన్.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అందరి భాగస్వామ్యంతోనే రాష్ట్రాభివృద్ధి



బహుమతులు సాధించిన విద్యార్థులతో డీఈవో సుబ్బారావు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : ప్రజలు, విద్యార్థులు, మేధావులు సూచనలు, సలహాలిచ్చి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు అన్నారు. స్వర్ణాంధ్ర-2047 కార్యక్రమంలో భాగంగా.. 2047 విజన్ సాకారానికి విద్య, నైపుణ్యాల పెంపు, గ్రీన్ ఎనర్జీ, భవిష్యత్తు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను అందించడానికి విద్యాసంస్థల్లో రావాల్సిన మార్పులు, సుస్థిరత, విజ్ఞానం, ఆర్థికాభివృద్ధి సాధించడానికి ప్రభుత్వం ఏం చేయాలి తదితర అంశాలపై విద్యార్థులకు జిల్లా స్థాయి క్విజ్, వక్తృత్వం, చర్చా పోటీలు బిషప్ అజరయ్య పాఠశాలలో శనివారం నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డీఈవో బహుమతులు ప్రదానం చేశారు. జిల్లా సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త జి.మహేశ్వరరావు, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఎస్.అశోక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు అందజేత



బాధితులకు సరకులు పంపిణీ చేస్తున్న విద్యార్థినులు

పటమట, న్యూస్‌టుడే: బుడమేరు ముంపుతో సర్వం కోల్పోయిన బాధితులకు పటమటలోని ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు అండగా నిలుస్తున్నారు. కండ్రిక, సింగ్‌నగర్, పాయకాపురం, రామలింగేశ్వరనగర్, రామవరప్పాడు, అంబాపురం తదితర ప్రాంతాల్లో ముంపు బాధితులకు నిత్యావసర కిట్లు, పండ్లు, దుస్తులు, రాత పుస్తకాలు, శానిటరీ ప్యాడ్స్ అందించి చేయూతనిస్తున్నారు. అందులో భాగంగా శనివారం నిత్యావసర కిట్లు పంపిణీ చేశారు. విద్యార్థులు బాధితుల ఇంటింటి వెళ్లి సరకులు అందజేయడం అభినందనీయమని ప్రిన్సిపల్ వీర్రాజు పేర్కొన్నారు.

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

కళాశాల జీవితం మధురానుభూతి



నృత్య ప్రదర్శనలో విద్యార్థినులు

పరిటాల(కంచికచర్ల), న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి జీవితంలో కళాశాల రోజులు అత్యంత ప్రధానమైనవని అమృత సాయి ఇంజినీరింగ్ కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కె.రామ్మోహనరావు అన్నారు. కళాశాలలో శనివారం నిర్వహించిన ఫ్రెషర్స్ డేలో విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ... కళాశాలలో పుస్తకాలు చదువే కాకుండా జీవిత పాఠాలు సైతం ఉంటాయని అన్నారు. కళాశాల జీవితం మధురానుభూతిగా ఉండాలని అందుకు ప్రతి విద్యార్థి తోటి విద్యార్థులతో స్నేహ భావం కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మునిగిన పంట పొలాల పరిశీలన

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కొండూరులో వరదకు మునిగిన పంట పొలాలను శనివారం సాయంత్రం అధికారులు పరిశీలించారు. డీఏవో నాగమణెమ్మ, నందిగామ ఏడీఏ ఐకే శ్రీనివాస్ ఆధ్వర్యంలో వరి, మొక్కజొన్న తదితర పంటలు పరిశీలించి నమోదు చేయించారు. పంట నష్టపరిహారం అందలేదని రైతులు ఫిర్యాదు చేయడంతో విచారణకు వచ్చిన అధికారులు పంట పొలాలు పరిశీలించారు.



కొండూరులో వరదకు నష్టపోయిన పొలాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ శ్రీనివాస్

సమాజంలో అసమానతల అంతానికి జాషువా కృషి



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సౌమ్య, నిర్వాహకులు

నందిగామ, న్యూస్‌టుడే: సమాజంలో అసమానతలు అంతానికి తన రచనలు ద్వారా రచయిత గుర్రం జాషువా కృషి చేశారని స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కొనియాడారు. స్థానిక బాబుజగ్జీవన్‌రామ్ భవనంలో శనివారం జాషువా ఫౌండేషన్, స్నేహ క్లబ్, ఆనంద్ ఎలక్ట్రికల్స్ అండ్ ఈవెంట్స్, జేసీస్ పర్ సిల్వర్ లైట్ల ఆధ్వర్యంలో జాషువా 129వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే, నిర్వాహకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలంతో పోటీ పడి జీవించారని తెలిపారు. కార్యక్రమంలో పురపాలక కమిషనర్ రమణబాబు, నిర్వాహకులు కోట శామ్యూల్ రవీంద్ర నాథ్, మందా స్వామిదాసు, ప్రవీణ, ఎమ్మార్పీఎస్ నాయకుడు మందా పిచ్చయ్య, కౌన్సిలర్లు, ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: ప్రసిద్ధ కవి దివంగత గుర్రం జాషువా సాహిత్యం సమాజానికి ఆదర్శనీయ సోపానమని ప్రజా పాంచజన్య వడ్డేపల్లి శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో శనివారం సాయంత్రం స్థానిక సాహితీ వేత్తల సమాఖ్య ఆధ్వర్యంలో జాషువా జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. షేక్ అబ్బాస్ అలీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నరసింహారాజు, ప్రసాద్‌బాబు, పరసా శ్రీనివాసరావు, నాగభూషణం, పీఎస్ఆర్ ఆంజనేయులు, పి.కాంతారావు పాల్గొని జాషువా చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. న్యాయవాది వడ్డేపల్లి శ్రీనివాసరావును సత్కరించారు.



జగ్గయ్యపేట: కవి కోకిల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సాహితీవేత్తలు

సకాలంలో పరిహారం..

అన్నదాతల సంతోషం


బ్యాంకు ఖాతాల్లో నగదు జమ ★ తక్షణమే ఆదుకున్న ప్రభుత్వం

జగ్గయ్యపేట, కంచికచర్ల, న్యూస్‌టుడే

మండలం	రైతులు	విస్తీర్ణం	పరిహారం (రూ.లక్షల్లో)	భూమి కోతకు గురైన రైతులు	విస్తీర్ణం	పరిహారం (రూ.లక్షల్లో)
జగ్గయ్యపేట	895	1362	132	295	409	54
వత్సవాయి	1022	1373	135	280	296	22
పెనుగంచిప్రోలు	2195	3060	307	198	311	23
మొత్తం	4112	5795	575	773	1016	99

ఆరుగాలం శ్రమిస్తూ సాగు చేసే రైతన్నలను ఈ నెల మొదటి వారంలో వచ్చిన భారీ వర్షాలు, వరదలు అతలాకుతలం చేశాయి. పంట సాగుకు పెట్టిన పెట్టుబడి మొత్తం కళ్ల ముందే వరదపాలు కావడంతో దిక్కుతోచని రైతన్నకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం వెంటనే అందించిన నష్ట పరిహారం కొంత ఊరటనిచ్చింది. యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన పంట నష్టం అంచనాల సేకరణను ప్రభుత్వం వెంటనే పరిహారం అందించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

చాలా ఉపశమనం



నాకున్న రెండెకరాల్లో వేసిన వరి పంట పాలేటి వరద ఉద్ధృతికి పూర్తిగా నీట మునిగి ఆనవాళ్లు లేకుండా పోయింది. ఇంత త్వరగా పంట నష్టాన్ని అంచనా వేసి, నెల పూర్తి కాకుండా పరిహారం చెల్లించడం గతంలో ఎన్నడూ జరగడం నేను చూడలేదు. ప్రభుత్వం స్పందించిన తీరుతో మాకు ఎంతో ఉపశమనం కలిగింది. బ్యాంకులో రూ.19,250 జమయ్యాయి.

- చిగురుపాటి రవి, అన్నవరం

ఎంతో ఊరట కలిగించింది



గ్రామ శివార్లలోని నా ఒక ఎకరంలో వేసిన వరి పంట పూర్తిగా నీట మునిగిపోవడంతో తీవ్ర వేదనకు గురయ్యా. ఇన్ని వేల మందికి జరిగిన నష్టానికి ప్రభుత్వం వెంటనే పరిహారం వస్తుందా.. ఆలోచనలో ఉన్న మాకు బ్యాంకు ఖాతాలో రూ.10 వేలు జమ కావడంతో ఎంతో ఆశ్చర్యం కలిగింది. గతంలో ఎన్నోసార్లు వరదలు, నష్టం చవి చూశాం. కానీ ఇలా సత్వర పరిహారం ఇప్పుడే చూస్తున్నాం.

- కీతా శ్రీనివాసరావు, అన్నవరం


మళ్లీ సాగు చేసేలా...



మాది కంచికచర్ల మండలం పరిటాల. నేను 7 ఎకరాలు వరి సాగు చేశాను. పెట్టుబడి కింద సుమారు రూ.లక్ష ఖర్చు చేశాను. వరదలతో పంట కుళ్లిపోయింది. గత ప్రభుత్వంలా కాకుండా కూటమి ప్రభుత్వం వెంటనే రూ.50 వేల నష్ట పరిహారం అందించింది. మళ్లీ ఎలా వ్యవసాయం అనుకుంటున్న తరుణంలో ప్రభుత్వం పరిహారం అందించడంతో సాగుకు వెసులుబాటు లభించింది.

- మార్త సాంబశివరావు, రైతు, పరిటాల

సన్నకారు రైతులకు ధైర్యం



మాది వీరులపాడు మండలం చట్టన్నవరం. నేను 2.50 ఎకరాల్లో పెసర సాగు చేశాను. వరదలతో పంట పనికి రాకుండా పోయింది. గతంలోలా కాకుండా ప్రభుత్వం వెంటనే పరిహారం అందించి నాలాంటి సన్నకారు రైతులకు ప్రభుత్వం ధైర్యం ఇచ్చింది. నాకు రూ.15 వేల నష్ట పరిహారం అందింది. - గూడూరి చంద్రం, రైతు, చట్టన్నవరం

చిత్తశుద్ధికి నిదర్శనం



మాది వీరులపాడు మండలం చట్టన్నవరం. నేను 5 ఎకరాల్లో పెసర సాగు చేశాను. వరద పారడంతో పంట కోతకు పనికి రాలేదు. గత ప్రభుత్వంలా మాటలు కాకుండా... నష్టం జరిగిన నెలలోపు పరిహారం అందించి రైతుల పట్ల చిత్తశుద్ధిని ప్రభుత్వం నిరూపించింది. నాకు నష్ట పరిహారం రూ.30 వేలు వచ్చింది. - కోట రాజయ్య, రైతు, చట్టన్నవరం

ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదుకు కృషి

నందిగామ, న్యూస్‌టుడే: త్వరలో జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులను ఓటర్లుగా నమోదు చేయించేందుకు కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు. కాకానినగర్‌లో ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం కృష్ణా, గుంటూరు ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై తెదేపా క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, నాయకుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈనెల 30 నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు ప్రారంభమవుతుందని చెప్పారు. దీనికి అందరూ సన్నద్ధంగా ఉండాలని కోరారు. ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేసిన వారందరికి న్యాయం చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎన్డీయే కూటమి నాయకులు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని తెలిపారు. దీపావళి నుంచి సూపర్-6 అమల్లో భాగంగా మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తారన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోట వీరబాబు, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు మేకల సుధాకర్, వీరంకి వీరాస్వామి, యేచూరి రామకృష్ణ, కత్తురోజు శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలులో కొండ చిలువ ప్రత్యక్షం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలు చెరువుకట్ట బజారులో శనివారం భారీ కొండ చిలువ ప్రత్యక్షమైంది. గమనించిన కొందరు యువకులు కర్రలతో కొట్టి హతమార్చారు.

రాంకో ఆధ్వర్యంలో బాధితులకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు అందిస్తున్న శ్రీరాం తాతయ్య, రాంకో సిమెంట్ యాజమాన్యం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని బూదవాడ గ్రామంలో వరద బాధితులకు రాంకో సిమెంట్ కార్మాగారం సౌజన్యంతో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ.. పాలేరు ఒడ్డున ఉన్నటువంటి బూదవాడ నుంచి రెడ్డినాయక్ తండాకు వెళ్లే రోడ్డు పూర్తిగా కోతకు గురై రైతులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని, రాంకో సిమెంట్ వారి చొరవతో రూ.10 లక్షల ఖర్చుతో రోడ్డు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా వరద ముంపునకు గురైన వారికి సుమారు 600 మందికి దుప్పట్లు అందించామన్నారు. రోడ్డు మరమ్మతులకు చేయడానికి ట్రాక్టర్లు కావాలని స్థానికులను కోరగా గ్రామ నాయకులు ట్రాక్టర్లు ఏర్పాటు చేశారు. వారిని తాతయ్య అభినందించారు. కార్యక్రమంలో నాయకులు, రాంకో సిమెంట్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

భక్తాంజనేయ స్వామికి పంచామృతాభిషేకం

రాఘవాపురం(నందిగామ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని రాఘవాపురం భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఏకాదశిని పురస్కరించుకుని అష్టోత్తర పూజలు నిర్వహించారు. అర్చకులు పార్థసారథి స్వామి వారి పంచలోహ ఉత్సవ మూర్తికి పంచామృతాభిషేకం, తమలపాకులతో అర్చనలు చేశారు. కొండూరు భజన మండలి సభ్యులు మద్ది కృష్ణమూర్తి, పుల్లారావు బృందం సంకీర్తనలు ఆలపించారు.



పుష్పాలంకరణలో భక్తాంజనేయ స్వామి మూలవిరాట్

వేదాద్రి నారసింహునికి గరుడసేవ

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: మండలంలోని వేదాద్రి శ్రీపంచనారసింహా క్షేత్రంలో శనివారం స్వామి వారికి ఏకాదశి పురస్కరించుకొని విశేష పూజలు నిర్వహించారు. శ్రీయోగానంద లక్ష్మీనరసింహా స్వామి వారికి గరుడవాహన సేవ నిర్వహించారు. ఆలయం చుట్టూ భక్తులతో కలిసి రథోత్సవం నిర్వహించిన అనంతరం జరిగిన ప్రత్యేక పూజలు, నక్షత్రహారతి కార్యక్రమాల్లో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని వైష్ణవాలయాల్లోనూ, ఆనందసాయి ఆలయంలోనూ ఏకాదశి పూజలు వైభవంగా జరిగాయి.

లడ్డూ ప్రసాదం అపవిత్రతపై నిరసన



పెనుగంచిప్రోలులో భక్తుల ప్రదర్శన

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ శనివారం పెనుగంచిప్రోలులో భారీ నిరసన ప్రదర్శన, ప్రాయశ్చిత్త పూజలు నిర్వహించారు. అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులు పెద్దఎత్తున స్థానిక శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు వాసిరెడ్డి బెనర్జీ, భాజపా నాయకురాలు కల్లూరి శ్రీవాణి, మాజీ జడ్పీటీసీలు కాకాని శ్రీనివాసరావు, గజ్జి కృష్ణమూర్తి, చుంచు రమేష్ పాల్గొన్నారు.

కౌలు రైతు ఆత్మహత్యపై విచారణ

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ శివారు హనుమంతపాలెం గ్రామంలో అప్పుల బాధతో కౌలు రైతు మేడ వెంకటరవి(45) బలవన్మరణానికి పాల్పడటంపై తహసీల్దారు నూతక్కి సురేష్ విచారించారు. గ్రామంలోని శనివారం కుటుంబసభ్యులను వ్యవసాయాధికారి ఖాసీంతో కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత కొన్నేళ్లుగా భూములు కౌలుకు తీసుకుని పత్తి సాగు చేస్తున్నారు. ఈ ఖరీఫ్‌లోను అధిక వర్షాలు వల్ల పత్తి పైర్లు దెబ్బతినడంతో అప్పులు తీర్చలేక రెండురోజుల కిందట ఆత్మహత్య చేసుకున్నారు. దీనిపై తహసీల్దారు కుటుంబ సభ్యులు, గ్రామస్థులను అడిగి వివరాలు నమోదు చేసుకున్నారు. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కోట వేణుకుమారి, రాటకొండ గిరి పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రయాణిస్తున్న ఆటోకు ప్రమాదం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: కళాశాల విద్యార్థులతో వెళ్తున్న ఆటో బూదవాడ-త్రిపురవరం గ్రామాల మధ్యల్లో ప్రమాదవశాత్తు పొలాల్లోకి దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో సుమారు 15 మంది బాలికలు ఉన్నారు. వీరంతా జగ్గయ్యపేటలోని వాగ్దేవి కళాశాలకు చెందిన వారు. ఘటనలో బాలికలకు స్వల్ప గాయాలు కావడంతో వెంటనే స్థానికుల సహాయంతో జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లుకు సూచించారు.

పరిసరాల పరిశుభ్రత

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: బలుసుపాడు గ్రామంలో గ్రామస్థులు తెలిపిన సమస్యలపై గ్రామ పంచాయతీ సెక్రటరీ లింగయ్య స్పందించారు. ఇంటింటికీ నీరందించే పైప్‌లైన్ ప్రధాన వాల్ వద్ద మురుగు నీటి సమస్య, పంచాయతీ కార్యాలయంలో నీళ్ల ట్యాంక్‌కు మూత లేకపోవడం, డ్రైనేజీలు పూడిక తీయాలని తదితర అంశాలు గ్రామస్థులు సెక్రటరీకి తెలిపారు. స్పందించిన ఆయన పంచాయతీ కార్మికులతో పైప్‌లైన్ వద్ద మురుగు నీరు తొలగించారు. నీళ్ల ట్యాంక్ శుభ్రం చేయించి, దానికి మూత ఏర్పాటు చేశారు. డ్రైనేజీలో పూడిక తీత పనులు ప్రారంభించారు.

ఎస్టీయూ కార్యవర్గం ఎన్నిక



వెంకటేశ్వర్లు



సైదా

జగ్గయ్యపేట, :ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ మండల కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. ఇప్పటికే మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కె.రాజేంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శిగా జె.వెంకటేశ్వర్లు, కోశాధికారిగా బి.సైదాలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు టీవీఎల్.నరసింహారావు, ఎం.శ్రీహరి, కె.రామాంజనేయులు, సీహెచ్.వెంకటేశ్వర్లు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

దోష నివారణకు ప్రాయశ్చిత్త హోమం



పూజలు నిర్వహిస్తున్న రమాదేవి దంపతులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: పల్లగిరిపై కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పిలుపుతో తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కలపడంపై దోష నివారణకు ప్రాయశ్చిత్త హోమం నిర్వహించారు. జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి, రవికుమార్ మూర్తి దంపతులు లక్ష్మీగణపతి, సుదర్శన, ప్రాయశ్చిత్త హోమం నిర్వహించి స్వచ్ఛమైన లడ్డూ ప్రసాదాన్ని పూర్ణాహుతిలో సమర్పించారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హోమాన్ని, స్వామివారిని దర్శించుకుని వేద పండితుల ఆశీర్వచనం పొందారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ఏచూరి రాము, లక్ష్మీనారాయణ, శ్రీరామ్, అమరయ్య, శ్రీనివాసాచారి, జనసేన జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు బొలియశెట్టి శ్రీకాంత్, నాయకులు సుధాకర్, సతీష్, రామారావు, నాగేంద్ర, రమాదేవి, సౌందర్య, భాజపా నాయకులు తొర్లికొండ సీతారామయ్య, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, దేవాలయ ఛైర్మన్ కొత్త హనుమేశ్వరరావు పాల్గొన్నారు.

పంట నష్ట నమోదు తప్పిదాలపై విచారణ

కొండూరు(నందిగామ గ్రామీణం): స్థానిక గ్రామ సచివాలయంలో శనివారం వరదకు నష్టపోయిన రైతులకు పంట నష్టం నమోదులో చోటుచేసుకున్న తప్పిదాలపై జిల్లా వ్యవసాయ అధికారి నాగమణెమ్మ, నందిగామ ఆర్డీవో ఎ.రవీంద్రరావు విచారణ చేశారు. కొండూరు, మాగల్లు, తొర్రగుడిపాడు గ్రామాల బాధిత రైతులు వీఏఏ రామకృష్ణారెడ్డి నిర్లక్ష్యంతో తమకు పంట నష్టపరిహారం నమోదు చేయలేదని ఫిర్యాదు చేశారు. ఏవోకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెదేపా మండల ప్రధాన కార్యదర్శి తోట నాగ మల్లేశ్వరరావు ఆర్డీవో, డీఏవోకు చెప్పారు. నష్టపోయిన తమ పేర్లు నమోదు చేయలేదని రైతులు బెల్లంకొండ పేతురు, సీమోను, మేడి ప్రభాకర్ అధికారులకు విన్నవించారు. దీనిపై ఆర్డీవో మాట్లాడుతూ.. గ్రామ వ్యవసాయ సహాయకుడికి సర్వే నంబర్లు, సాగుచేస్తున్న పంటలపై అవగాహన ఉండాలని చెప్పారు. పరిహారం మంజూరు కాని రైతుల పొలం, బ్యాంకు పాసు పుస్తకం, ఆధార్ కార్డు నకళ్లు తీసుకుని ఈ-క్రాప్ చేయించారు. డీఏవో మాట్లాడుతూ ఈ-క్రాప్ అయితేనే పంట నష్ట పరిహారం మంజూరవుతుందన్నారు. జిల్లాలో రైతులకు రూ.55 కోట్లు పంట నష్టపరిహారం విడుదల చేశారని చెప్పారు. తహసీల్దార్ ఎన్.సురేష్, ఏవో స్వప్న, ఏడీఏ ఐకే శ్రీనివాస్, ఆర్ఐ వేణుకుమారి, తొర్రగుడిపాడు సర్పంచి హైమారావు పాల్గొన్నారు.

దేశభక్తికి ప్రతిరూపం భగత్‌సింగ్



నందిగామ: భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ, ఏఐవైఎఫ్ నాయకులు



నందిగామ గ్రామీణం: కళాశాలలో నివాళులర్పిస్తున్న ప్రిన్సిపల్ రాయప్ప, విద్యార్థులు

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామలో స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శనివారం సీపీఐ, ఏఐవైఎఫ్‌ల ఆధ్వర్యంలో నాయకులు కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా నాయకులు కట్టా ఛామంతి, మన్నె హనుమంతరావు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాట ఉద్యమంలో వీరోచితంగా పోరాడిన వ్యక్తి భగత్‌సింగ్ అని కొనియాడారు.

నందిగామ గ్రామీణం: నందిగామ కేవీఆర్ కళాశాలలో శనివారం స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ జయంతి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపల్ పి.రాయప్ప, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.గోపీ నాయక్, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు షేక్ హుసేన్, ప్రేమ్‌కుమార్, నరసింహ, అభిషేక్, వెంకటేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



డీఈవో చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న రమ్యశ్రీ

బహుమతి అందజేత

చందర్లపాడు,న్యూస్‌టుడే : లక్ష్మీపురం ప్రాథమికోన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థి సీహెచ్.రమ్యశ్రీ జిల్లా స్థాయిలో వక్తృత్వ పోటీలో మూడో స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయిని ఎ.ఇందిర శనివారం తెలిపారు. విజయవాడలోని బిషప్ హజరయ్య పాఠశాలలో స్వర్ణాంధ్ర 2047 సాధనకు నా దృష్టిలో ఉన్న అంశంపై పోటీలు నిర్వహించారన్నారు. రమ్యశ్రీకి డీఈవో సుబ్బారావు బహుమతి అందజేశారని తెలిపారు. ఆరో తరగతి విద్యార్థిని ఎన్.దీపిక వ్యాసరచనలో మండల స్థాయిలో ద్వితీయ బహుమతి గెలుచుకుందన్నారు.

విద్యార్థులకు బహుమతులు

వత్సవాయి, న్యూస్‌టుడే: వత్సవాయి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం గుర్రం జాషువా జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు పద్య పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. వంద పద్యాలను ఏకధాటిగా ఆలపించిన పదో తరగతి విద్యార్థి షేక్ జాన్‌సైదాను ఉపాధ్యాయులు అభినందించి ప్రత్యేక బహుమతితో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్.అశోక్‌కుమార్, ఉపాధ్యాయులు గురులక్ష్మీ, వి.జ్యోతి, పద్మావతి, బి.సరోజిని తదితరులు పాల్గొన్నారు.

‘తిరుమలను రాజకీయ వేదిక చేయొద్దు’

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే : తిరుమలను రాజకీయాలకు వేదిక చేయడం సరికాదని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. పార్టీ నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన అనంతరం ఆయన శనివారం పార్టీ పిలుపు మేరకు శ్రేణులతో కలిసి స్థానిక కొత్త వేంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. నంబూరిరవి, ఫిరోజ్‌ఖాన్, వట్టెం మనోహర్, జుబేర్, సర్పంచులు యడ్లపల్లి సూరిబాబు, పాపినేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

● అభినందన: నియోజకవర్గ వైకాపా సమన్వయకర్తగా నియమితులైన కేడీసీసీబీ మాజీ ఛైర్మన్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావును వివిధ మండలాలు, గ్రామాలకు చెందిన నాయకులు, శ్రేణులు శనివారం అభినందించారు.

శివాలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ శివాలయంలో శనివారం మాజీ ఎమ్మెల్యే ఎం.జగన్మోహనరావు పూజలు చేశారు. మాజీ సీఎం జగన్ తిరుమల లడ్డూను అపవిత్రం చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపణలపై అధిష్ఠానం పిలుపు మేరకు వైకాపా నాయకులు పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆకుల హనుమంతరావు, నాయకులు శివ నాగేశ్వరరావు, దేవేంద్రరెడ్డి, చిరుమామిళ్ల శ్రీను, వడ్డెల్లి శ్రీను పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిపై కేసు నమోదైంది. ఎస్సై అర్జున్ తెలిపిన వివరాల ప్రకారం.. పెనుగంచిప్రోలు మండలం కొణకంచికి చెందిన బాలబోయిన శ్రీనివాసరావు (53) ఈ నెల 26న రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. స్థానికులు క్షతగాత్రుడిని విజయవాడ ఆస్పత్రిలో చేర్పించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. మృతుడి కుమారుడు నరసింహారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

విజయవాడ పశ్చిమ

జగన్మాత సేవలో హైకోర్టు న్యాయమూర్తి



జస్టిస్ మల్లికార్జునరావుకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఈవో రామారావు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మల్లికార్జునరావు కుటుంబం శనివారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఈవో రామారావు, స్థానాచార్య శివప్రసాదశర్మ వారికి అమ్మవారి చిత్రపటం శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

స్వర్ణ తాపడం పనులకు విరాళం

ఇంద్రకీలాద్రి: దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం స్వర్ణతాపడం పనులకు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌కు చెందిన శివరామరాజు రూ.1,00,116 విరాళాన్ని శనివారం అందజేశారు. దేవస్థానం ఈవో రామారావు వారికి విరాళం రసీదుతో పాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

ఆర్థిక స్థిరత్వానికి అవగాహన అవసరం



మాట్లాడుతున్న విజయ్‌కుమార్

చిట్టినగర్, న్యూస్‌టుడే : సమాజంలో ప్రతి ఒక్కరికి ఆర్థిక అంశాలపై అవగాహన అవసరమని ఫైనాన్షియల్ ప్లానర్ చిలుకూరి విజయ్‌కుమార్ అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో 'ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఫర్ యంగ్ సిటిజన్స్' అనే అంశంపై కార్యశాల శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆర్థిక అంశాలు లేకుండా జీవితమే లేదన్నారు. పొదుపు, పెట్టుబడులు తదితర ఆదాయ మార్గాలపై అవగాహన పెంచుకుంటే చక్కటి జీవితాన్ని కొనసాగించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఎస్‌కేపీవీవీ హిందూ హైస్కూల్స్ కమిటీ ఏవో నారాయణ రావు, ప్రిన్సిపల్ కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపల్ ఎం. వెంకటేశ్వరరావు, విభాగాధిపతి హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'వైకాపా హయాంలో తిరుమల అపవిత్రం'



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, పక్కన తెదేపా నాయకులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే : వైకాపా ఐదేళ్ల పాలనలో తిరుమలను అపవిత్రం చేయడంతో పాటు కుంభకోణాలకు వేదికగా మార్చారని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఆరోపించారు. మల్లికార్జునపేటలోని తెదేపా కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుమల వెళ్తానన్న వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి తనకు అనుమతి ఇవ్వలేదని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. ఇంట్లో బైబిల్ చదువుతానని చెప్పిన వ్యక్తి వెంకటేశ్వర స్వామి పైన విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఇవ్వడానికి వచ్చిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. నిబంధనల మేరకు డిక్లరేషన్ అడిగితే రాద్ధాంతం చేయడం వైకాపా నేతలకే చెల్లిందన్నారు. జగన్ సతీమణిని తీసుకొని గడచిన ఐదేళ్లలో ఒక్కసారి కూడా తిరుపతి వెళ్లలేదంటే కారణం అందరికి అర్థమైందన్నారు. అందుకే లడ్డూను కల్తీ చేసిన వారిని వెనకేసుకురావడం, ప్రతి అంశాన్ని కుల, మతాలకు అంటగట్టడం జగన్‌కు ప్రత్యేక లక్షణాన్ని తేటతెల్లం చేస్తోందన్నారు. కలుగులో దాక్కున వంశీ, కొడాలి నానీలు ఇప్పుడు బయటకు వచ్చారన్నారు. నా గుండెల్లో చంద్రబాబు ఉన్నారని, పదవులతో పని లేదని పార్టీ కోసం పని చేస్తామన్నారు. పదవి ఉంటే మరింత ఎక్కువ మందికి సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెదేపా నాయకులు హనుమంతరావు, చిన సుబ్బయ్య, రామయ్య, రమణమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

స్పందించారు.. సమస్య పరిష్కరించారు

న్యూస్‌టుడే, భవానీపురం



సామాజిక భవనంలో పాడైన మోటార్లు

నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కొత్తవి ఏర్పాటు

ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా బుడమేరుకు వరద వచ్చి జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో భారీ ఎత్తున నీటి మోటార్లు దెబ్బ తిన్నాయి. కాలనీని జీ+3గా నిర్మాణం చేపట్టారు. ఇందులో మొత్తం 260 బ్లాకులు ఉన్నాయి. ఒక్కో బ్లాక్‌లో 32 కుటుంబాల వారు నివాసం ఉంటున్నారు. ఈ నేపథ్యంలో వారికి నీటిని అందించేందుకు పై భాగంలో ట్యాంకులను ఏర్పాటు చేసి, వాటిల్లో నీటిని నింపేందుకు దిగువ అంతస్తుల్లో మోటార్లను అమర్చారు. ఈ వరద కారణంగా అవన్నీ నీట మునిగాయి. ఫలితంగా 260 బ్లాకుల వద్ద ఉన్న మోటార్లు తడిసి పాడైపోయాయి. దీంతో పై అంతస్తుల్లో ఉండే వారికి నీటి సరఫరా ఇబ్బందికరంగా మారింది.



కొత్తది ఏర్పాటు చేస్తూ..

మరమ్మతులు చేయాలని నిర్ణయం

తాత్కాలికంగా ట్యాంకుల ద్వారా నీరు సరఫరా చేశారు. ఆఖరికి విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు పాత మోటార్లను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేస్తున్నారు. వీటి కొనుగోలుకు రూ.50 లక్షలు పైగా వ్యయమైంది. పాత మోటార్లను సేకరించి కాలనీలోని సామాజిక భవనంలో ఉంచారు. వాటికి మరమ్మతులు చేయించేందుకు నిర్ణయించారు. భవిష్యత్తులో ఏదైనా బ్లాక్‌లో సమస్య తలెత్తితే వినియోగించే ఆలోచన చేస్తున్నారు. కొత్త మోటార్లు ఏర్పాటు చేయడం వల్ల నీటి సమస్య పరిష్కారమైంది. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ కూడా ఒకేసారి అన్నీ బ్లాక్‌లలో మోటార్లు పాడవ్వలేదు. అధికారులు తిరిగి యుద్ధ ప్రాతిపదికన వాటిని ఏర్పాటు చేయించారు.

తక్కువ సమయంలో..

బుడమేరు వరద కారణంగా కాలనీలోని ప్రజలు ఎక్కువగా నష్టపోయారు. దిగువ అంతస్తుల్లో ఉండే వారి నివాసాల్లోకి నీరు వచ్చింది. మోటార్లు పాడైపోయారు. సమస్యను తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, నగరపాలక సంస్థ అధికారులు సకాలంలో స్పందించి కొత్తవి ఏర్పాటు చేయించారు. తక్కువ సమయంలో వీటిని ఏర్పాటు చేయడం హర్షణీయం.

– సన్యాసిరావు, కాలనీవాసి

నీరు సరఫరా అవ్వదు

అపార్టుమెంటు పైభాగాన ట్యాంకులో నీటిని నింపాలంటే మోటార్లు ఉండాల్సిందే. లేకుంటే నీరు సరఫరా అవ్వదు. బిందెలతో పై అంతస్తుల్లోకి నీటిని మోసుకుని వెళ్లడం కూడా ఇబ్బందిగా ఉంటుంది. అధికారులు స్పందించి మోటార్లు ఏర్పాటు చేయడంతో నీటి సమస్య పరిష్కారమైంది.

– సత్యం, స్థానికుడు

సీఎం ఆదేశాల మేరకు చేశాం

కాలనీలో దాదాపుగా అన్నీ బ్లాకుల్లోని మోటార్లు పాడయ్యాయి. దీంతో స్థానికులు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఆయన ఆదేశాల మేరకు ప్రతి బ్లాకులో కొత్త మోటార్లను ఏర్పాటు చేశాం. అందుకు రూ.50 లక్షలు పైగా వ్యయమైంది.

– ప్రసాద్, ఈఈ, నగరపాలక సంస్థ

వెండి పాత్రల బహూకరణ



ఇంద్రకీలాద్రి: ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మకు ఇద్దరు దాతలు నాలుగు వెండి నివేదన గిన్నెలు, వెండి ప్లేటును శనివారం అందజేశారు. విజయవాడ గవర్నర్‌పేటకు చెందిన వాగిచర్ల శ్రీనివాస్ దంపతులు 1975గ్రాములు బరువు ఉన్న నాలుగు వెండి గిన్నెలతో పాటు నాలుగు ఉద్ధరేణులు, రేపల్లెకు చెందిన ఎ.విజయకుమార్ 752 గ్రాములు బరువు ఉన్న వెండి ప్లేటును మొక్కుల రూపంలో చెల్లించారు. వారికి దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో పండితులు ఆశీర్వచనం చేశారు. ఈవో రామారావు విరాళాల రసీదుతో పాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

బాధ్యతల స్వీకరణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : దుర్గగుడి డిప్యూటీ ఈవోగా రత్నంరాజు శనివారం బాధ్యతలు స్వీకరించారు. డీసీగా పని చేసిన లీలాకుమార్ పెదకాకానికి బదిలీ అయ్యారు. దసరా ఉత్సవాలు విజయవంతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని రత్నంరాజు తెలిపారు.

కృష్ణలంక: విజయవాడ రెవెన్యూ డివిజనల్ అధికారిగా నియమితులైన కావూరి చైతన్య సబ్ కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో శనివారం బాధ్యతలు స్వీకరించారు. చింతూరు ఆర్డీవోగా, ఇన్‌ఛార్జ్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిగా పనిచేసిన చైతన్యను సాధారణ బదిలీలో భాగంగా విజయవాడ ఆర్డీవోగా నియమించారు. బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవోను సబ్ కలెక్టరేట్ ఏవో హేమ కుమారి, విజయవాడ సెంట్రల్ తహసీల్దార్ సూర్యారావు, సబ్ కలెక్టరేట్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

ఏఈవో రమేష్ బదిలీ

ఇంద్రకీలాద్రి: దుర్గగుడి ఏఈవోగా పని చేస్తున్న ఎన్.రమేష్‌ను ద్వారకా తిరుమలలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి రెండేళ్లు డిప్యూటేషన్‌పై బదిలీ చేస్తూ అడిషనల్ కమిషనర్ రామచంద్ర మోహన్ శనివారం ఉత్తర్వులు ఇచ్చారు. ఈ మేరకు రమేష్‌ను విధుల నుంచి రిలీవ్ చేసినట్లు సమాచారం.

నడకతోనే పూర్తి ఆరోగ్యం



వాక్‌థాన్‌లో మణిపాల్ వైద్యులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: గుండె జబ్బులపై అవగాహన కల్పిస్తూ తాడేపల్లి మణిపాల్ వైద్యశాల ఆవరణలో శనివారం వాక్‌థాన్ నిర్వహించారు. ప్రస్తుత జీవనశైలిలో చాలా మంది వ్యక్తులు చిన్న వయసుతోనే గుండె జబ్బులతో జీవితాన్ని కోల్పోతున్నట్లు వైద్యశాల డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి తెలిపారు. కొవిడ్ మహమ్మారి తరువాత ఈ వ్యాధుల సంఖ్య పెరిగిందన్నారు. వరల్డ్ హార్ట్‌డే పురస్కరించుకుని వాక్‌థాన్ చేపట్టినట్లు తెలిపారు. గుండె పరీక్షల్లో భాగంగా ఆరోగ్య ప్యాకేజీలు రూ.3,999, రూ.5,999, రూ.9,999లకు అక్టోబర్ 10 వరకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. వైద్య నిపుణులు మురళీకృష్ణ మాట్లాడుతూ నడకతోనే మన గుండెకు పూర్తి ఆరోగ్యం సాధ్యపడుతుందన్నారు. గుండె వైద్య నిపుణులు నర్రా సందీప్, దిలీప్, రట్టి, లక్ష్మి, నవ్య, శ్రీనివాస్‌బాబు, సమరసింహారెడ్డి పాల్గొన్నారు.

గుండెనొప్పిని అశ్రద్ధ చేయొద్దు



మాట్లాడుతున్న డాక్టర్ సౌరిబాల

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : గుండెనొప్పిని అశ్రద్ధ చేస్తే పరిస్థితి విషమిస్తుందని వెంటనే చికిత్స తీసుకోవాలని రైల్వే ఆస్పత్రి సీఎంఎస్ డాక్టర్ సౌరిబాల అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా శనివారం ఆస్పత్రిలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. గుండె వైద్య నిపుణురాలు డాక్టర్ షైనీ బిల్లా మాట్లాడుతూ చాలామంది గ్యాస్ అనుకొని గుండె నొప్పిని అశ్రద్ధ చేస్తారని, సకాలంలో చికిత్స అందించకపోతే రోగి ప్రాణాపాయ స్థితికి చేరే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. యజమానులు తమ పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా ర్యాబిస్ వ్యాక్సిన్ వేయించాలని వరల్డ్ ర్యాబిస్ డే సందర్భంగా డాక్టర్ పూర్ణచంద్రరావు సూచించారు. ఏసీఎంఎస్ డాక్టర్ జయదీప్ తదితరులు పాల్గొన్నారు.

అవుట్‌ఫాల్ డ్రెయిన్ల పరిశీలన



మురుగు కాలవ వద్ద కమిషనర్ ధ్యానచంద్ర, అధికారులు

చిట్టినగర్, న్యూస్‌టుడే : నగరంలోని అవుట్‌ఫాల్ డ్రెయిన్లలో మురుగు ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. 46వ డివిజన్ పాల ఫ్యాక్టరీ సమీపంలోని డ్రెయిన్‌ను ఆయన శనివారం పరిశీలించి మాట్లాడారు. నగరంలోని మూడు సర్కిళ్లలో ఉన్న మేజరు, చిన్న డ్రెయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు సూచించారు. ప్రజారోగ్య, ఇంజినీరింగ్ విభాగం సమన్వయంతో ముందుకు సాగాలని చెప్పారు. సీఎంహెచ్‌వో రత్నావళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ రామ్మోహన్, జోనల్ కమిషనర్ రమ్యకీర్తన, ఈఈ ఏ.ఎస్.ఎన్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులందర్ని ఆదుకోవాలని వినతి

భవానీపురం: వరద బాధితులందరినీ ఆదుకోవాలని మంత్రి కందుల దుర్గేష్‌కు జనసేన నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం విజయవాడలో మంత్రిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. పార్టీ పశ్చిమ నాయకురాలు తిరుపతి అనూష మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో సర్వే జరగలేదని తెలిపారు. కొంతమందికి మాత్రమే నష్టపరిహారం నగదు వచ్చాయని, మిగిలిన వారికి జమ కాలేదన్నారు. సురేష్, గౌరీ శంకర్, ఎం.దేవకీ, నాగకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి వినతి పత్రం ఇస్తున్న జనసేన నాయకులు

భగత్‌సింగ్ పోరాట పటిమ యువతకు స్ఫూర్తి

చిట్టినగర్, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాటం చేసి యువతను చైతన్యవంతం చేసిన యోధుడు భగత్‌సింగ్ అని ఎంసీపీఐ(యూ)పార్టీ జిల్లా కార్యదర్శి ఖాదర్ బాషా అన్నారు. ఇస్లాంపేటలో ఆ పార్టీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతిని శనివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర కమిటీ సభ్యులు సతీం, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు. వించిపేటలోని కేబీ పాఠశాలలో భారత ఐక్య విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో కాసాని గణేష్‌బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ సందేపోగు ఉదయ్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేఎల్‌రావు పార్కు ఆర్చి వద్దనున్న కనకయ్య అప్పారావు సీపీఐ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఏఐవైఎఫ్ కె.గణేష్, జి.రాంబాబు, పి.శ్రీను, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎంసీపీఐ(యూ) నాయకులు ఖాదర్ బాషా, సలీం, ఓంకార్



జోహర్లు అర్పిస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు



కేబీ పాఠశాలలో...

ఘనంగా స్వాగత వేడుకలు



విద్యార్థినికి ప్రశంసాపత్రం అందజేస్తున్న కరస్పాండెంట్ విజయబాబు

విద్యాధరపురం, న్యూస్‌టుడే : విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లో రాణించాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఆచార్యుడు బసవేశ్వరరావు అన్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నలంద డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఫ్రెషర్స్ డేలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన క్యాట్ వాక్, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కళాశాల కరస్పాండెంట్ విజయబాబు, ప్రిన్సిపల్ అనూరాధ, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం



శ్రమదానం చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు

విజయవాడ బస్టేషన్: స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాలలో భాగంగా ఏపీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపో, కార్యాలయాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ బస్టేషన్ నర్రా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఆర్టీసీ ఉద్యోగులు, పారిశుద్ధ్య సిబ్బందితో కలసి విజయవాడ పండిట్ నెహ్రూ బస్టేషన్‌లోని పరిసరాలను శుభ్రం చేశారు. దేశ స్వచ్ఛత కోసం వారానికి రెండు గంటలు సమయాన్ని కేటాయించి, బహిరంగ ప్రదేశాలలో చెత్త వేమయని స్వచ్ఛత ప్రతిజ్ఞను డీసీటీఎం ఉద్యోగులతో చేయించారు.

మద్యం దుకాణాలను నియంత్రించండి

విద్యాధరపురం, న్యూస్‌టుడే : పేదల జీవితాలను అనారోగ్యం పాలు చేసే మద్యం దుకాణాలను ప్రభుత్వం నియంత్రించాలని మహిళా సమాఖ్య నగర కార్యదర్శి పి.దుర్గాంబ డిమాండ్ చేశారు. కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటరులో నూతన మద్యం పాలసీకి వ్యతిరేకంగా మహిళా సమాఖ్య నాయకులు శనివారం నిరసన వ్యక్తం చేశారు.

కార్మికులను ఆదుకోవాలి

భవానీపురం: వరద కారణంగా ఇబ్బందులు పడిన నగరపాలక సంస్థలోని పలు విభాగాల్లో పని చేసే కార్మికులను ఆదుకోవాలని మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నగర గౌరవ అధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్‌ను కార్మిక సంఘం నాయకులు శనివారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

పెండింగ్ డీఏ వెంటనే చెల్లించాలి



కార్యక్రమంలో పాల్గొన్న నూతన కమిటీ సభ్యులు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : కొవిడ్ సమయంలో రైల్వే కార్మికులకు నిలిపేసిన మూడు డీఏలను తక్షణమే చెల్లించాలని రైల్ మజ్దూర్ యూనియన్(ఆర్ఎంయూ) డివిజనల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వీరయ్య, రవీంద్ర నాయుడు డిమాండ్ చేశారు. శనివారం యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. డిసెంబరులో నిర్వహించే సీక్రెట్ బ్యాలెట్ ఎన్నికల్లో అక్రమాలను నివారించేందుకు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మాదిరిగా సెంట్రల్ లేబర్ కమిషనర్ పర్యవేక్షణలో జరపాలని కోరారు. బకాయిలు ఉన్న ఎంప్లాయీస్ సంఘ్, మజ్దూర్ యూనియన్లను ఎన్నికల్లో అనుమతించకూడదని చెప్పారు. అనంతరం 17 మందితో కేంద్ర కమిటీని ఎన్నుకున్నారు. జోనల్ అధ్యక్షుడిగా ఎం.వీరయ్యను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యూనియన్ నాయకులు టి.మోహనకృష్ణ, బాష తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా నిలుస్తాం



కాలనీవాసులకు సరకులు అందిస్తున్న సుబ్బారావు

భవానీపురం, న్యూస్‌టుడే : వరద బాధితులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు అన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్, ధ్వని స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఊర్మిళానగర్ వాసులకు నిత్యావసర సరకులను అందించే కార్యక్రమం స్థానిక కల్యాణ మండపంలో శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాధితులకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు సహకారం అందిస్తున్నాయన్నారు. నాయకులు నర్రా వాసు, ఎం.రాంబాబు, పగడాల కృష్ణ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

'నష్టపోయా.. న్యాయం చేయాలి'

కావలి, న్యూస్‌టుడే: నేరాలు చేస్తున్న నిందితునికి కావలికి వైకాపా నాయకులు వంతపాడడంతో రూ.1.5 కోట్ల వరకు నష్టపోయానని విజయవాడకు చెందిన బంగారం వ్యాపారం చేసే మహిళ కత్తుల వనజ వాపోయారు. గతంలో వివిధ నేరాలు చేసి ప్రస్తుతం జైలులో ఉన్న దేవరకొండ సుధీర్ తనను మోసగించాడన్నారు. శనివారం పట్టణంలోని జర్నలిస్టు క్లబ్‌లో తన బంధువు వెంకటేశ్‌తో కలసి మాట్లాడారు.

వరద నష్టాల నమోదులో లోపాలు సరి చేయండి



బాధితులతో మాట్లాడుతున్న బాబూరావు

కృష్ణలంక, న్యూస్‌టుడే: వరద నష్టాల నమోదులో లోపాలు సరి చేసి అందరికీ ఆర్థిక సహాయం అందించాలంటూ శనివారం బాధితులు ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. వారికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు, జిల్లా కార్యదర్శి డీవీ కృష్ణ తదితరులు సంఘీభావం తెలిపారు. నాయకులు మాట్లాడుతూ... బుడమేరు, కృష్ణానది వరదతో సర్వస్వం కోల్పోయిన బాధితుల్లో కొందరికి 28 రోజులు గడుస్తున్నా న్యాయం జరగలేదన్నారు. కార్యాలయాలు, నాయకుల చుట్టూ బాధితులు తిరిగి సహనం కోల్పోతున్నా సమాధానం చెప్పేవారు కరవైనట్లు పేర్కొన్నారు. ప్రజల ఫిర్యాదులను అధికారులు స్వీకరించడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి మాటలకు... క్షేత్రస్థాయి పరిస్థితులకు పొంతన లేదని ఆవేదన చెందారు.

కార్మికుడి మృతిపై కేసు

భవానీపురం, న్యూస్‌టుడే : కార్మికుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు భవానీపురం పోలీసులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి...స్థానిక అవుట్ ఏజెన్సీ ప్రాంతంలో కె.లక్ష్మీ, మహేష్ దంపతులు ఉంటూ కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 27న రాత్రి మహేష్ మద్యం తాగి ఇంటికి వచ్చారు. మద్యం తాగవద్దని కుటుంబ సభ్యులు వారించారు. దీంతో వారితో గొడవ పడి బయటకు వెళ్లి మరల తాగి ఇంటికి వచ్చారు. 28న ఉదయం పనికి వెళ్లేందుకు మహేష్‌ను కుటుంబ సభ్యులు లేపగా కదలిక లేదు. దీంతో అతడ్ని ప్రభుత్వాసుపత్రికి తీసుకు వెళ్లగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లుగా తెలిపారు. దీంతో భార్య లక్ష్మీ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి తరలిస్తున్న బాలురి అరెస్టు

పాల్వంచ గ్రామీణం, న్యూస్‌టుడే: సీలేరు డొంకరాయి నుంచి విజయవాడకు గంజాయి తరలిస్తున్న ఇద్దరు మైనర్లను తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పోలీసులు శనివారం పట్టుకున్నారు. వివరాల్లోకెళ్తే.. విజయవాడకు చిట్టినగర్‌కు చెందిన పదిహేడేళ్ల లోపు ఇద్దరు బాలురు చదువు బంద్ చేశారు. జల్సాలకు అలవాటుపడ్డారు. డబ్బు కోసం గంజాయి వ్యాపారానికి దిగారు. ఈ క్రమంలో డొంకరాయిలో సరకు కొనుగోలు చేసి విజయవాడకు శనివారం స్కూటీపై బయల్దేరి వెళ్తుండగా.. పాల్వంచ పట్టణ అదనపు ఎస్సై రాఘవయ్య జీసీసీ ఎదురుగా చేపట్టిన తనిఖీల్లో వీరిని పట్టుకున్నారు. బాలురను అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.3.50 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

విజయవాడ మధ్య

మర్యాదపూర్వక కలయిక



మధురానగర్‌కు చెందిన సింగం వెంకటేశ్వరరావు పద్మశాలీయ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన విషయం తెలిసిందే. శనివారం ఆయన మచిలీపట్నంలోని కొల్లు రవీంద్ర ఇంటికి వెళ్లి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన్ని మంత్రి సత్కరించారు. బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గురుమూర్తి, 29వ డివిజన్ తెదేపా ఇన్‌ఛార్జి నెక్కంటి ప్రసాద్, కొండలరావు తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, మధురానగర్

సీపీకి కృతజ్ఞతలు



సీపీ రాజశేఖరబాబుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న సిబ్బంది

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్‌లో పదోన్నతులు పొందిన సిబ్బంది.. శనివారం సీపీ ఎస్.వి.రాజశేఖరబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. సర్వీసు ప్రాతిపదికన నలుగురు హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్సైలుగా, ఏడుగురు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతులు కల్పించి.. వారిని బదిలీ చేశారు. పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా నూతన బాధ్యతలు స్వీకరించారు. పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు ఎం.సోమయ్య పాల్గొన్నారు.

ఆర్డీవో చైతన్య బాధ్యతల స్వీకరణ

కృష్ణలంక, న్యూస్‌టుడే: విజయవాడ రెవెన్యూ డివిజనల్ అధికారిగా నియమితులైన కావూరి చైతన్య సబ్ కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో శనివారం బాధ్యతలు స్వీకరించారు. చిత్తూరు ఆర్డీవోగా, ఇన్‌ఛార్జి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా పనిచేసిన చైతన్యను సాధారణ బదిలీలో భాగంగా విజయవాడ ఆర్డీవోగా నియమించారు. బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవోను సబ్ కలెక్టర్ ఏవో హేమ కుమారి, విజయవాడ సెంట్రల్ తహసీల్దార్ సూర్యారావు, సబ్ కలెక్టరేట్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

వీడని వేదన.. దక్కని సాంత్వన

వరద బాధితుల నమోదులో లోపాలు ● పరిహారం అందక ఆక్రందన

పాయకాపురం (మధురానగర్), న్యూస్‌టుడే

బుడమేరు వరద ఉద్ధృతికి భయపడిన ప్రజలు.. పైఅంతస్తుల్లోకి వెళ్లిపోయారు. ప్రాణాలు మినహా.. ఇళ్లలో వస్తువులన్నీ కొట్టుకుపోయాయి. కట్టుబట్టలతో మిగిలారు. ఏం చేయాలో దిక్కుతోచని దుస్థితి. నష్టపరిహారం ఇచ్చేందుకు అధికారులు చేసిన సర్వే లోపభూయిష్టంగా మారింది. ఇంటి యజమాని పేరు స్థానంలో పిల్లల పేర్లు వచ్చాయి. కొంత మందివి వివరాలే లేవంటూ యాప్‌లో చూపిస్తోంది. మరికొందరి వస్తువులు పాడైపోయి కంటికి కనిపిస్తున్నా.. అసలు నష్టమే జరగలేదని తేల్చారు. సిబ్బంది అలసత్వంతో పరిహారం రాని బాధితులు కన్నీటి పర్యంతమవుతున్నారు.



నీటిలో తడిసి ఉబ్బిపోయిన మంచం



పాడైపోయిన కుట్టుమిషన్

పేరే చూపించడం లేదు



మేం సుందరయ్యనగర్‌లో ఉంటున్నాం. వరదల్లో పూర్తిగా నష్టపోయాం. ఇల్లంతా బురదే. వివరాలు నమోదు చేసుకున్నారు. ఆధార్ నంబరు నమోదు చేస్తే.. ఇంటి యజమాని పేరే రావటం లేదు. యజమాని పేరు వద్ద ఖాళీగా ఉంటోంది. వరద సాయం అందలేదని చూపిస్తోంది. కారణం కుటుంబం అందుబాటులో లేదని చూపిస్తోంది. వరద తగ్గిన నాటి నుంచి మేం ఇంటి వద్దే ఉంటున్నాం. కానీ ఇలా చూపించటం ఏంటో అర్థంకావడం లేదు. - ఈద్పుగంటి విజయ

గడువు ముగిసిందన్నారు



వాంబేకాలనీ సి బ్లాక్ మొదటి అంతస్తులో ఉంటాం. వరదల్లో బ్యాటరీ బండి పాడైపోయింది. వివరాలు నమోదు చేసుకున్నా.. పరిహారం రాలేదు. మొదటి అంతస్తులో ఉండే వారి వివరాలు సేకరించారు. అర్హుల జాబితాలో పేరు లేకపోవటంతో అధికారులను సంప్రదించాం. రెండో సారి నమోదు చేసుకునేందుకు సమయం అయిపోయిందన్నారు. మొదటి అంతస్తుల్లో ఉండే చాలా మందికి రూ.10వేలు వచ్చాయి. కానీ మాకు రాలేదు. - విజయ్‌కుమార్

నష్టమే జరగలేదట..!



అజిత్‌సింగ్‌నగర్ వివేకానంద సెంటినరీ స్కూలు ఎదురుగా ఉంటాం. వరదల తాకిడికి గ్రౌండ్ ఫ్లోర్‌లోని మంచం, టి.వి., దివాన్ వంటివి పాడైపోయాయి. అధికారులు వచ్చారు. నమోదు చేసుకున్నారు. యాప్‌లో వివరాలు చూస్తే నా పేరు రాలేదు. కానీ మా అమ్మాయి ఆరాధ్య పేరు చూపిస్తోంది. పరిహారం ఎందుకు రాలేదంటే... నష్టం ఏమీ జరగలేదని యాప్‌లో చూపించటం విశేషం. వరద నీటికి డబుల్ కాట్ ఉబ్బిపోయింది. ఇది అధికారులకు కనిపించకపోవటం గమనార్హం. - లపంగి పద్మావతి

జీవనాధారం కోల్పోయా..



మేం న్యూరాజీవ్‌నగర్‌లో నివసిస్తున్నాం. ఇల్లు పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది. విలువైన సామాన్లు, మంచం, టి.వి. వంటివి పాడైపోయాయి. స్వయం ఉపాధికి ఆధారమైన రూ.30వేల విలువైన కుట్టుమిషన్ ఎందుకూ పనికి రాకుండా పోయింది. నా భర్త జయపాల్ పేరు మీద అధికారులు నష్టం వివరాలు నమోదు చేసుకున్నారు. పరిహారం ఇంకా అందలేదు. దీనిపై అడిగితే.. కుటుంబం అందుబాటులో లేదని చూపిస్తోంది. - బి.జ్యోతి

పాత పింఛను విధానం అమలుకు డిమాండ్

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : భారతీయ జీవిత బీమా సంస్థ.. పాత పింఛను విధానం అమలు చేయాలని భారతీయ జీవిత బీమా సంస్థ నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ వర్కర్స్ ఆర్గనైజేషన్ డిమాండ్ చేసింది. 1996 వేకెన్సీ నోటిఫికేషన్ ప్రకారం 2012-2013లో చేరిన ఉద్యోగులకు పాత పింఛను విధానం అమలు చేయాలని కోరారు. శనివారం గవర్నర్‌పేటలోని మాధవ సదన్‌లో యూనియన్ సమావేశం నిర్వహించారు. ఆర్గనైజేషన్ కార్యదర్శి సూరికుమార్ మాట్లాడారు. పింఛను ఉద్యోగుల హక్కు అని చెప్పారు. కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ జోనల్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.దయాకర్, సుమన్, వేణు మాధవ్, కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రేబిస్ వ్యాధి నిర్మూలనకు కృషి

సత్యనారాయణపురం: రేబిస్ వ్యాధిని 2030 నాటికి పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సూచించారు. ప్రపంచ రేబిస్ దినోత్సవం పురస్కరించుకుని శనివారం 'బ్రేకింగ్ రేబిస్ బౌండరీస్' అనే నినాదంతో జిల్లా పశుసంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో పెంపుడు జంతువులకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ముత్యాలంపాడు పశువైద్యశాలలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రేబిస్‌వ్యాధి వ్యాప్తి, లక్షణాలు, నివారణ, వ్యాధి తీవ్రతపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. పెంపుడు జంతువులకు దగ్గరగా ఉండేవారు.. ప్రోపెలాక్సిస్ వాక్సినేషన్ తప్పనిసరిగా వేయించుకోవాలని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి మాచర్ల సుహాసిని, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ హనుమంతరావు.. వ్యాధి నివారణ పద్ధతులు తెలియజేశారు. పెంపుడు జంతువులకు వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారిణి జూపూడి ఉషారాణి, డాక్టర్ గోపిచంద్, డిప్యూటీ డీఎంహెచ్‌వో ఇందుమతి, మాధవీనాయుడు, పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్, వైద్యులు హరీష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడూ విద్యుత్తు బిల్లులు చెల్లించొచ్చు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : సెలవు దినమైనప్పటికీ ఆదివారం జిల్లాలోని అన్ని విద్యుత్తు బిల్లుల వసూలు కేంద్రాలు తెరిచి ఉంటాయని ఎస్ఈ ఎ.మురళీమోహన్ తెలిపారు. వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే.. ఏపీసీపీడీసీఎల్ కస్టమర్ యాప్, గూగుల్‌పే, ఫోన్ పే, అమెజాన్ పే, బిల్‌డెస్క్ యాప్‌ల ద్వారా చెల్లించవచ్చని ఆయన వెల్లడించారు.

అవుట్‌ఫాల్ డ్రెయిన్లు శుభ్రంగా ఉంచాలి



మురుగు కాలువ పరిశీలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర, అధికారులు

చిట్టినగర్, న్యూస్‌టుడే : నగరంలోని అవుట్‌ఫాల్ డ్రెయిన్లలో మురుగు ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. 46వ డివిజన్ పాల ఫ్యాక్టరీ సమీపంలోని డ్రెయిన్‌ను ఆయన శనివారం పరిశీలించి మాట్లాడారు. నగరంలోని మూడు సర్కిళ్లలో ఉన్న మేజరు, చిన్న డ్రెయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు సూచించారు. ప్రజారోగ్య, ఇంజినీరింగ్ విభాగం సమన్వయంతో ముందుకు సాగాలని చెప్పారు. సీఎంహెచ్‌వో రత్నావళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ రామ్మోహన్, జోనల్ కమిషనర్ రమ్యకీర్తన, ఈఈ ఏ.ఎస్.ఎన్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గుండె జబ్బులపై అవగాహన

తాడేపల్లి, న్యూస్‌టుడే: గుండె జబ్బులపై అవగాహన కల్పిస్తూ తాడేపల్లి మణిపాల్ వైద్యశాల ఆవరణలో శనివారం వాక్‌థాన్ నిర్వహించారు. ప్రస్తుత జీవనశైలిలో చాలామంది వ్యక్తులు చిన్న వయసుతోనే గుండె జబ్బులతో జీవితాన్ని కోల్పోతున్నట్లు వైద్యశాల డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి తెలిపారు. కొవిడ్ మహమ్మారి తరువాత ఈ వ్యాధుల సంఖ్య పెరిగిందన్నారు. వరల్డ్ హార్ట్‌డే పురస్కరించుకుని వాక్‌థాన్ చేపట్టినట్లు తెలిపారు. గుండె పరీక్షల్లో భాగంగా ఆరోగ్య ప్యాకేజీలు రూ.3,999, రూ.5,999, రూ.9,999లకు అక్టోబర్ 10 వరకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. వైద్య నిపుణులు మురళీకృష్ణ మాట్లాడుతూ నడకతోనే మన గుండెకు పూర్తి ఆరోగ్యం సాధ్యపడుతుందన్నారు. గుండె వైద్య నిపుణులు నర్రా సందీప్, దిలీప్, రట్టి, లక్ష్మి, నవ్య, శ్రీనివాస్‌బాబు, సమరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వాక్‌థాన్‌లో మణిపాల్ వైద్యులు

జగన్మాతకు వెండి పాత్రల బహూకరణ



ఈవో రామారావుకు వెండి నివేదన గిన్నెలు అందజేస్తున్న దాత శ్రీనివాస్ దంపతులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మకు ఇద్దరు దాతలు నాలుగు వెండి నివేదన గిన్నెలు, వెండి ప్లేటును శనివారం అందజేశారు. విజయవాడ గవర్నర్‌పేటకు చెందిన వాగిచర్ల శ్రీనివాస్ దంపతులు 1975గ్రాములు బరువు ఉన్న నాలుగు వెండి గిన్నెలతో పాటు నాలుగు ఉద్ధరేణులు, రేపల్లెకు చెందిన ఎ.విజయకుమార్ 752 గ్రాములు బరువు ఉన్న వెండి ప్లేటును మొక్కుల రూపంలో చెల్లించారు. వారికి దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేశారు. ఈవో రామారావు విరాళాల రసీదుతో పాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

నిత్యాన్నదానానికి విరాళం

సత్యనారాయణపురం, న్యూస్‌టుడే : ముత్యాలంపాడులోని శిర్డీ సాయిబాబా మందిరంలో నిత్యాన్నదాన పథకానికి లోటస్ ల్యాండ్ మార్కుకు చెందిన పి.లెనిన్, రమాదేవి దంపతులు రూ.1,01,116 విరాళం ఇచ్చారు. శనివారం మందిర గౌరవాధ్యక్షుడు పి.గౌతమ్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు.. వారికి బాబా చిత్రపటం అందించారు. శాలువతో సత్కరించారు.

నేతల స్ఫూర్తితో ముందుకు సాగుదాం

గాంధీనగర్, న్యూస్‌టుడే : భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్రబాబు కోరారు. శనివారం సమాఖ్య ఆధ్వర్యంలో దాసరిభవన్‌లో భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... స్వాతంత్ర్య పోరాటంలో భగత్‌సింగ్, సుఖదేవ్‌లు నిర్వహించిన పాత్ర విస్మరించరాదని చెప్పారు. మతోన్మాదాలను పూర్తిగా తిరస్కరించారని గుర్తు చేశారు. నాయకులు కంచర్ల భార్గవ్, కారెపు కార్తీక్, శింగంశెట్టి మోహనప్రసాద్, శీరం రవికుమార్, గుంజా క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

అందరి భాగస్వామ్యంతోనే రాష్ట్రాభివృద్ధి



బహుమతులు సాధించిన విద్యార్థులతో డీఈవో సుబ్బారావు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : ప్రజలు, విద్యార్థులు, మేధావులు సూచనలు, సలహాలిచ్చి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు అన్నారు. స్వర్ణాంధ్ర-2047 కార్యక్రమంలో భాగంగా.. 2047 విజన్ సాకారానికి విద్య, నైపుణ్యాల పెంపు, గ్రీన్ ఎనర్జీ, భవిష్యత్తు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను అందించడానికి విద్యాసంస్థల్లో రావాల్సిన మార్పులు, సుస్థిరత, విజ్ఞానం, ఆర్థికాభివృద్ధి సాధించడానికి ప్రభుత్వం ఏం చేయాలి తదితర అంశాలపై విద్యార్థులకు జిల్లా స్థాయి క్విజ్, వక్తృత్వం, చర్చా పోటీలు బిషప్ అజరయ్య పాఠశాలలో శనివారం నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డీఈవో బహుమతులు ప్రదానం చేశారు. జిల్లా సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త జి.మహేశ్వరరావు, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఎస్.అశోక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏ మంజూరుకు విజ్ఞప్తి

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : కొవిడ్ సమయంలో రైల్వే కార్మికులకు నిలిపేసిన మూడు డీఏలను తక్షణమే చెల్లించాలని రైల్ మజ్దూర్ యూనియన్(ఆర్ఎంయూ) డివిజనల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వీరయ్య, రవీంద్ర నాయుడు డిమాండ్ చేశారు. శనివారం యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. డిసెంబరులో నిర్వహించే సీక్రెట్ బ్యాలెట్ ఎన్నికల్లో అక్రమలను నివారించేందుకు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మాదిరిగా సెంట్రల్ లేబర్ కమిషనర్ పర్యవేక్షణలో జరపాలని కోరారు. బకాయిలు ఉన్న ఎంప్లాయీస్ సంఘ్, మజ్దూర్ యూనియన్లను ఎన్నికల్లో అనుమతించకూడదని చెప్పారు. అనంతరం 17 మందితో కేంద్ర కమిటీని ఎన్నుకున్నారు.

పోరాట యోధుడు భగత్‌సింగ్

అజిత్‌సింగ్‌నగర్ (మధురానగర్), న్యూస్‌టుడే : భగత్‌సింగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు అభిప్రాయపడ్డారు. శనివారం ఉదయం నగరంలోని పలు ప్రాంతాల్లో జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చూపిన స్ఫూర్తి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

❖ అజిత్‌సింగ్‌నగర్‌లోని ఎంకే బేగ్ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి వేముల ఛారిటీస్ ఛైర్మన్ వేముల హజరత్తయ్య గుప్తా హాజర్యారు. స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్‌సింగ్ పోరాటాన్ని కొనియాడారు. విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేశారు.

❖ వాంబేకాలనీలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంకా గోవిందరాజులు మాట్లాడుతూ.. అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్, చంద్రశేఖర ఆజాద్ వంటి యువ కిశోరాలు దేశం కోసం ప్రాణత్యాగం చేశారని కొనియాడారు.

❖ 58వ డివిజన్ వేడుకల్లో సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యుడు కె.వి.భాస్కరరావు పాల్గొన్నారు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది భగత్‌సింగ్ అని గుర్తు చేశారు. ప్రజలకు మిఠాయిలు పంచారు.



వాంబేకాలనీలో భగత్‌సింగ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గోవిందరాజులు తదితరులు



బీబీఏ హాలులో అసోసియేషన్ ప్రతినిధులు...

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : నవయుగ చక్రవర్తి, పద్మభూషణ్ గుర్రం జాషువా, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సర్దార్ భగత్‌సింగ్‌లకు బెజవాడ బార్ అసోసియేషన్ ఘనంగా నివాళులర్పించింది. శనివారం బీబీఏ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు కొత్త చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి అరిగెల శివరామప్రసాద్, ఉపాధ్యక్షుడు జి.వి.రామశర్మ, కోశాధికారి ఎన్.వి.వి.సుబ్రహ్మణ్యం, వి.గురునాథం తదితరులు నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

వంద మంది మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ



యువతికి కుట్టుమిషన్ అందిస్తున్న ఎమ్మెల్యే బొండా తదితరులు

అజిత్‌సింగ్‌నగర్ (మధురానగర్), న్యూస్‌టుడే : అజిత్‌సింగ్‌నగర్ ఆంధ్రప్రభకాలనీలో శనివారం సాయంత్రం ఏపీ స్మార్ట్ ఆంధ్ర ఫౌండేషన్ సౌజన్యంతో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 100 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేలా పరిపాలన సాగుతోందని వివరించారు. వరద బాధిత కుటుంబాల్లోని మహిళల జీవనోపాధి నిమిత్తం ఒక్కొక్కరికి రూ.18వేల విలువైన కుట్టుమిషన్ అందించారు. ఇలాంటి మంచి పనులు తెదేపా తప్ప ఏ ప్రభుత్వం చేయలేదని, మహిళలు స్వయంశక్తితో ఎదగటమే లక్ష్యంగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.

కల్తీదారులను శిక్షించాల్సిందే



ప్లకార్డులతో వీర మహిళలు

అజిత్‌సింగ్‌నగర్ (మధురానగర్), న్యూస్‌టుడే : తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసిన వారిని శిక్షించాలని జనసేన వీర మహిళలు డిమాండ్ చేశారు. ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు మద్దతుగా శనివారం 58వ డివిజన్ అజిత్‌సింగ్‌నగర్‌లో వారు ప్రత్యేక పూజలు చేశారు. సెంట్రల్ నియోజకవర్గ వీర మహిళ విజయకుమారి నేతృత్వంలో దీక్ష చేపట్టారు. ఇలాంటి పాపాలు పునరావృతం కాకుండా చూడు స్వామి అంటూ.. 108 మంది మహిళలు కొబ్బరికాయలు కొట్టారు. స్వామి వారికి హారతులు ఇచ్చారు.

విద్యార్థుల్లో దేశభక్తి అవసరం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : గత 5 రోజులుగా గవర్నర్‌పేటలోని సి.వి.ఆర్. నగరపాలకసంస్థ పాఠశాలలో నిర్వహిస్తున్న భారత్ స్కౌట్స్ తృతీయ సోపాన్ శిబిరం శనివారంతో ముగిసింది. దారం ప్రసాద్ నాయకత్వంలో విద్యార్థులకు పయనీరింగ్, ప్రథమచికిత్స, ఎస్టిమేషన్, మాపింగ్ తదితర వాటిలో శిక్షణ ఇచ్చారు. పరీక్షలు నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు హాజరై మాట్లాడారు. దేశభక్తి, క్రమశిక్షణ, స్వీయ అభ్యున్నతి సాధించాలని కోరారు. స్కౌట్స్ ఆర్గనైజింగ్ కమిషనర్ పి.శ్రీనివాసరావు, ఏడీ జి.వి.కుమార్, జిల్లా కార్యదర్శి పి.మురళి, ప్రధానోపాధ్యాయుడు సి.హెచ్.సుబ్రహ్మణ్యంలు సందర్శించారు. పాఠశాల స్కౌటు ఉపాధ్యాయుడు ఇంటి రాజు, గైడ్ నీలిమ, శిక్షకులు శర్మ, వరకుమార్, యోగేశ్వరరావులు పాల్గొన్నారు.



శిబిరంలో స్కౌట్స్

యువ గాయకులను ప్రోత్సహిద్దాం


గాంధీనగర్, న్యూస్‌టుడే : యువ గాయకులను కళాసంస్థలు ప్రోత్సహించాలని ప్రణవి మ్యూజిక్ అకాడమీ వ్యవస్థాపకుడు కారుమంచి రాజు కోరారు. శనివారం హనుమంతరాయ గ్రంథాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరిలో గాయకులు కృష్ణ సింధు, భారతి, సుహాసిని, కుటుంబరావు, శ్రీనివాసరావు తదితరులు పాటలు ఆలపించారు. గాయని భారతిని నిర్వాహకులు జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. తొలుత గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరుచూరి విజయలక్ష్మి, చింతకాయల చిట్టిబాబు, డేవిడ్ రాజు, సుశీల్‌కుమార్, ప్రసూనరామన్ తదితరులు పాల్గొన్నారు.



గాయని భారతిని సత్కరిస్తున్న నిర్వాహకులు

తిరుమల పర్యటన పేరుతో డ్రామా

గాంధీనగర్, న్యూస్‌టుడే : మాజీ ముఖ్యమంత్రి జగన్ తిరుమల పర్యటన పేరుతో డ్రామా ఆడారని తెదేపా రాష్ట్ర కార్యదర్శి గన్నె వెంకట నారాయణ ప్రసాద్ విమర్శించారు. శనివారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. లడ్డూ కల్తీ అంశాన్ని కప్పిపుచ్చేందుకు రోజుకో రకంగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఆయన ఎప్పుడు తిరుమల వెళ్లినా డిక్లరేషన్ సమర్పించాల్సిందేనని పేర్కొన్నారు. సిట్ దర్యాప్తును త్వరగా పూర్తి చేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని నారాయణ ప్రసాద్ కోరారు.



'వరద నష్టాల నమోదులో లోపాలు సరి చేయండి'

కృష్ణలంక, న్యూస్‌టుడే: వరద నష్టాల నమోదులో లోపాలు సరి చేసి అందరికీ ఆర్థిక సహాయం అందించాలంటూ శనివారం బాధితులు ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. వారికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు, జిల్లా కార్యదర్శి డీవీ కృష్ణ తదితరులు సంఘీభావం తెలిపారు. నాయకులు మాట్లాడుతూ... బుడమేరు, కృష్ణానది వరదతో సర్వస్వం కోల్పోయిన బాధితుల్లో కొందరికి 28 రోజులు గడుస్తున్నా న్యాయం జరగలేదన్నారు. కార్యాలయాలు, నాయకుల చుట్టూ బాధితులు తిరిగి సహనం కోల్పోతున్నా సమాధానం చెప్పేవారు కరవైనట్లు పేర్కొన్నారు. ప్రజల ఫిర్యాదులను అధికారులు స్వీకరించడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి మాటలకు... క్షేత్రస్థాయి పరిస్థితులకు పొంతన లేదని ఆవేదన చెందారు. నష్ట గణన తప్పులతడకగా సాగిందని ఆరోపించారు. బాధితుల పట్ల ప్రజాప్రతినిధులు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని లోపాలు సరిదిద్దాలని సూచించారు. మళ్లీ సచివాలయాల వద్ద దరఖాస్తులు స్వీకరించి అందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎంకు చెందిన కె.శ్రీదేవి, పీవీ ఆంజనేయులు, కె.కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



నిరసనకారులకు మద్దతిస్తున్న బాబూరావు

'స్వార్థ రాజకీయాలు తగదు'

సత్యనారాయణపురం, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వార్థం రాజకీయాలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే మల్లాదివిష్ణు విమర్శించారు. శనివారం ఆయన సత్యనారాయణపురంలోని దాసాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తిరుపతి లడ్డూ విషయంలో అబద్ధాలు ప్రచారం చేశారన్నారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2014 Fortuner white colour, Top end, Automatic, All advance features for sale. Only direct parties. Contact ✆ 89858 87459.

2019 టాటా మోడల్ ఎక్స్‌ప్రెస్ బస్సు ★ 2020 అశోక్ లేలాండ్ స్లీపర్ (వెన్నెల) బ్యాంక్ వారి వేలం ద్వారా అమ్మబడును. వివరములకు ✆ 90301 61117.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Wanted Dealers and Distributors for Alkaline Water Bottle Company in Vijayawada. Cont: 89779 24233, 94404 14646.

Wanted CSA, SS, Chennai base Edible Oil, Basmati Rice Products. Srikrishna Foods. Ph: 8919478977.

BUSINESS OFFER

Looking for Investment Partner in IT Service/ Education / Online Stores Who Can Invest Mini 25 Lakhs. ✆ 73827 90366.

కొబ్బరి పీచు / కోకోపిట్ పూర్తి రన్నింగ్ కండీషన్‌లో గల ఫ్యాక్టరీ అమ్మకంనకు or అద్దెకు కలదు. మేదరమెట్ల, బాపట్ల జిల్లా. వివరములకు సంప్ర॥ 98495 19527.

మహిళలు, నిరుద్యోగులు, చిన్న పెట్టుబడితో హోమ్ బేస్డ్ ప్రోడక్ట్స్ బిజినెస్ ద్వారా ప్రతినెల ఫిక్స్‌డ్ సంపాదన పొందండి. ✆ 7013544075, 7842877904.

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001: 2015 Certified Co. House hold Goods shifting any time any where. ✆ 97043 64389, 92900 87673.

SOLAR PRODUCTS

Surya Ghar పథకము ద్వారా సబ్సిడీ, తక్కువ ధరలో బ్యాంక్ లోన్ సౌకర్యంతో నాణ్యమైన Solar Project చేయబడును. వివరాలకు సంప్ర: 81792 39699.

BUILDING CONSTRUCTION

Raghava Constructions. We do Building Contracts on Turn Key Basis for VMC/ APCRDA Approvals, Vasthu, Plans Elevations & Structural Designs. ✆ 98851 12999.

తక్కువ ఖర్చు, పూర్తి క్వాలిటీతో మీ ఇల్లు మరియు ఇతర ఏ కట్టడాలైనా కాంట్రాక్ట్ పద్ధతిలో కట్టబడును. లోన్ సౌకర్యం కలదు. సంప్ర॥ PVR Constructions. ✆ 77805 69091.

సూర్య కన్‌స్ట్రక్షన్స్: ఇండ్లు, అపార్ట్‌మెంట్స్, మెటీరియల్ కాంట్రాక్ట్ మరియు డెవలప్‌మెంట్ చేయుటకు సంప్రదించండి. ✆ 94402 42092.

WATER PROOFING

Tarun Slab Leakage Works ★ 25 Yrs. Exp. ★ 5 Yrs. Warranty ★ Bathroom Leakage Grouting Epoxy Works. ★ 94940 02285, 99516 07504.

WOOD

377 టేకుచెట్లు 3 అడుగుల నుండి 5 అడుగుల చుట్టు కొలత గల నాణ్యమైన టేకు చెట్లు అమ్మకమునకు కలవు. నూజివీడు Contact. ✆ 98484 70700.

BEAUTY & PERSONAL CARE

వీనస్ బ్యూటీ ట్రైనింగ్ ఇని స్టిట్యూట్. కుసుమ ఈ TV 2 సఖీ & వసుంధర ఫేమ్ బేసిక్, అడ్వాన్స్, అరోమాథెరపీ & మేకప్‌లతో పూర్తి డిప్లొమా కోర్సు. గాయత్రి నగర్, 1st లైన్, సం॥ 98485 88530.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EDUCATION

Last Date: SSC, Inter One Sitting.. MBBS, BPT, MLT, GNM, many Diploma Courses. Hindi Pradhamika to Praveena.. Wisdom Academy. ✆ 70957 91736.

రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech, డిప్లొమా, D&B-ఫార్మసీ, D.Ed, B.Ed, B.P.Ed, MBA, MCA, B.Sc(Agri), B.Sc (నర్సింగ్), GNM. Ph:8866977112, 339

SPOKEN HINDI

Learn Online / Offline Spoken Hindi/ English & French With in 30 Days 100% Guarantee for all ages. Free Demo. ✆ 98495 42456.

HOME TUITIONS

KKRs Maths Tuition: Regular & IIT Classes for State & CBSE (8,9,10,+1,+2), Diploma, Inter (MPC), B.Tech (Maths) and GRE (Maths) at Gunadala. ✆ 98858 83128.

ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్ LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech. CA-CPT, BITSAT ఆల్ ట్యూటర్స్ కావాలన్నా ✆ 92900 05677, 74165 35749.

FINANCIAL SERVICES

ఖాళీ స్థలాలపై లోన్స్ / హోమ్ లోన్స్ / ప్రోపర్టీ లోన్స్ / బిజినెస్ లోన్స్ చేయబడును. సిబిల్ అవసరం లేదు. సంప్ర: ✆ 94909 63409.

తాడికొండ పెదపరిమి పొలంపై లోన్ (Finance) కావలెను. Contact Only Financiars.Cell: 9550579985.

మీ ఇళ్ళు, బిల్డింగ్స్, కాంప్లెక్స్‌ల మీద తనఖా పద్ధతిలో రూ. 1 వడ్డీకి ఫైనాన్స్ ఇప్పించబడును. వేరే ఏ బ్యాంకులో వున్ననూ విడిపించబడును. ✆ 83099 11995, 93904 35013.

బ్యాంకింగ్, నాన్ బ్యాంకింగ్.. All type లోన్స్ - హోమ్ లోన్, మార్ట్‌గేజ్, ఎడ్యుకేషనల్ లోన్, టేకోవర్ మరియు Top అప్.. లో సిబిల్, నో ITR.. ✆ 77025 49105.

FOOD

విజయవాడ పాత ఆటోనగర్ సరౌండింగ్ 5KM పరిధిలో హాస్టల్స్‌కి, కాలేజీలకి, వర్కర్స్‌కి మంచి క్వాలిటీ టిఫిన్స్ & భోజనం సప్లయ్ చేయబడును. సంప్ర: ✆ 85292 93979.

HOME NEEDS

PEST CONTROL

